## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి... | ఆంద్రూస్ దావల, గుంటూరు | 4 |
| హగ్గయి | కొడవటికంటి | 6 |
| సువార్తికుడిగా జాన్‌డేవిడ్ | అరుణ్‌కుమార్ కె. మహంతి, సి. హెచ్. పేట | 7 |
| వాక్యంలోని వనితలు | శ్రీమతి మెర్సీ దానం ఇశ్రాయేలు | 9 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 11 |
| వేదముల సాక్ష్యము | వి.జె. పట్నాయక్, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ (రిటైర్డ్) | 13 |
| ఆగస్టు నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 15 |
| విశ్వాసమే... | కొడవటికంటి | 16 |
| పరలోకము - నరకము | జాలాది అన్నమ్మ జోసఫ్, ఒంగోలు | 19 |
| అపరాధియైనవారు ఎవరూ లేరు | లియోటాల్‌స్టాయ్ | 22 |
| యేసుప్రభువు మా ఇంటికొచ్చారు | గుండాబత్తిని | 26 |
| యేసుకథ | కొడవటికంటి | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**

| | |
|---|---|
| ఆన్‌లైన్ అకౌంట్ నెం. | : **10957294362** |
| బ్రాంచి నెం. | : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| అకౌంట్ హోల్డర్ | : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు |
| సెల్ | : 9866 716 506 |


# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**

సంపుటి : 13 సంచిక : 2/2012

THE NATIONAL CHURCH OF INDIA 1958

ప్రభువగు యెహోవాయే నాకు బలము

క్రమ సంఖ్య : 122



Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI.Ongole

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Hannahkrupa Memorial Church, Bangalore

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta)**

**Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini, B.A.,B.Sc.,B.Ed.**
Rtd. H.M., Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer

National Council of Churches in India,
Kurnool

**Office Incharge :** K. Vani Jessi

సంపాదకీయం



# జీవనమంతయు...

యూదా రాజులలో ఆహాజు యెహోవా దృష్టికి బహు వ్యతిరేకముగా జీవించాడు. అతని తరువాత అతని కుమారుడు హిజ్కియా రాజయ్యాడు. అప్పుడతని వయస్సు పాతిక సంవత్సరాలే. ఆహాజు ఎంతగా తన దేవుని ఎదుట వ్యతిరేకిగా జీవించాడంటే అహాజు చనిపోయినప్పుడు అతనిని రాజుల సమాధులలో భూస్థాపితం చెయ్యలేదు.

అతని కుమారుడు హిజ్కియాకు తన తండ్రి ప్రవర్తన అంతా తెలుసు. అయినా అతను తన జీవితాన్ని యెహోవా దేవునికి సమర్పించుకున్నాడు. హిజ్కియా రాజైనపుడు దేశము బహుహీనస్థితిలోవున్నది.రెండవ దినవృత్తాంతములో ఇరవై ఎనిమిదవ అద్యాయము చదివితే యూదాదేశము ఎటువంటి హీనస్థితిలోనికి దిగజారిపోయిందో తెలుస్తుంది.

అటువంటప్పుడు హిజ్కియా దేవుని నమ్ముకొని తన దేశములో సైన్యాన్ని అభివృద్ధిపరచి ప్రజలకు సహాయ పడేవిధంగా వ్యవసాయమును అభివృద్ధిచేయాలి కాని – ఇరవై తొమ్మిదవ అధ్యాయము మూడవ వచనములో– అతడు రాజ్యమునకు రాగానే మొదటి సంవత్సరము, మొదటి తారీఖున అంటే రాజైన వెంటనే ఒక్కరోజు కూడా ఉపేక్షించక యెహోవా మందిరపు తలుపులను తెరచి వాటిని బాగుచేసి, యాజకులను సమకూర్చాడు. తన దగ్గర ఉన్న వనరులన్ని దేవుని మందిరముకు, ఆరాధన కార్యక్రమాలకు ఖర్చుపెట్టాడు. జనం అతనిని ఎన్నిరకాలుగా అనుకొన్నారో మనకు తెలియదు. తెలివితక్కువవాడు, పిచ్చివాడు, చిన్నపిల్లాడు. ఇతనికేమి తెలుసు? అనుకొని ఉండవచ్చు. ముందు ఇల్లు (రాజ్యము) సరిచేసుకోవాలి కదా అనుకొని ఉండవచ్చు. హిజ్కియా యొక్క గురి యెహోవా – "రాజు ఇట్టి నమ్మకమైన చర్య చూపిన తర్వాత అష్షూరు రాజైన సన్హెరిబు యూదాదేశములో చొరబడ్డాడు. తన సేవకులను పంపి యూదా ప్రజలు వినేటట్లుగా బహు పరుషపదాలు పలికాడు. సన్హెరిబు చాలా బలవంతుడైన రాజు..

అయినా రాజైన హిజ్కియాయు యెషయా ప్రవక్త ఎదుటకు తన దూతలను పంపి – నిలచిన శేషము కొరకు నీవు హెచ్చుగా ప్రార్ధన చేయుము అని అడిగాడు.

రాజైన హిజ్కియా ఆమోజు కుమారుడైన యెషయా అను ప్రవక్తయు ఇందును గూర్చి ప్రార్ధించి ఆకాశము తట్టు చూచి మొరపెట్టగా, యెహోవా ఒక దూతను పంపెను. అతడు అష్షూరు రాజు దండులోని పరాక్రమశాలులందరిని సేనానాయకులను అధికారులను నాశనముచేయగా అష్షూరు రాజు సిగ్గునొందినవాడై తన దేశమునకు తిరిగి వెళ్ళిపోయెను. ఇప్పుడు హిజ్కియా రాజ్యాధినేతగా కాక – మనలాంటి ఒక వ్యక్తిగా ఇరవై అయిదు సంవత్సరాలలో ఒక కుటుంబమును ప్రారంభిస్తే ఏమిచేసేవాడు? మొదట తను ప్రతి ఆదివారం హాజరయ్యే ఆలయము విషయం ఆలోచించేవాడు. తరువాత వచ్చే కుటుంబ కష్టాలు సంఘకాపరితో కలసి దేవుని ప్రార్ధించేవాడు. దేవుడు అతనిని అన్ని కష్టాలలో నుండి విడిపించేవాడు.

మనం దశమభాగమును కృతజ్ఞతార్పణలను మందిరములోనికి తీసుకొని రావాలంటే ఈ రోజులలో ఈ డిప్రషన్‌లో ఈ జీవితాలలోనా అనుకుంటాము. ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో అని విచారింపకుడి, అనుమానము కలిగి యుండకుడి అన్నాడు. నీవు యేసుని యందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞల ప్రకారం నడుచు కొంటే ఈలోకపు జనులలో నుండు ప్రత్యేకించబడతాము. అందుకే ప్రభువు – ఈలోకపు జనులు వీటన్నిటిని వెదుకుదురు. ఇవి మీకు కావలసియున్నవని మీ తండ్రికి తెలియును. మీరైతే ఆయన రాజ్యమును వెదకుడి. దేవుని రాజ్యముతో కూడా ఇవి మీ కనుగ్రహింపబడును. చిన్నమందా! భయపడకుడి అన్నాడు. సృష్టికర్తయైన దేవుడు మనకిచ్చిన హామీ ఇది.

నిన్న నా దగ్గరికి ఒక రిటైర్డ్ ఫారెస్టు ఆఫీసర్ వచ్చాడు. అతను నా స్నేహితుడు. ఇప్పుడు సేవ చేస్తున్నాడు.

**తరువాయిభాగం 21వ పేజిలో**

# విలియం కేరి - మహనీయ జీవితం 16

రచన – ఆంద్రూస్ దావల

ఆ పరిశ్రమలో పనిచేయడానికి కాదుగదా విలియం కేరి భారతదేశానికొచ్చింది. ఆయన జీవిత గమనంలో అదొక మజిలీ మాత్రమే! తన సువార్తసేవకు ఒక ద్వారం మూసుకున్నా, మరొక ద్వారం దేవుడే తెరుస్తాడని ప్రగాఢంగా నమ్మే ప్రత్యేక వ్యక్తి విలియంకేరి. అన్ని పరిస్థితులలో ఆ పరమ తండ్రిని నమ్ముకున్న వారి ధృడ విశ్వాసం. ఆ కోవకు చెందినవాడే విలియంకేరి అని ప్రత్యేకించి చెప్పుకోనవసరంలేదు.

ప్రభువు ఆజ్ఞ నిమిత్తం స్థిరచిత్తంతో నిరీక్షిస్తూ కూర్చున్న విలియంకేరికి, ఒక శుభోదయాన ఆయనను కలుసుకోవడానికి ఒక ఐరోపా వ్యక్తి రావడం కేరి విస్మయానికి దారితీసింది. అతడెవరో కాదు. గతంలో కేరికి లండన్‌లో పరిచయమైన విలియం వార్డ్. ఆవిధంగా ఆ దినం వారిద్దరూ కలసుకోవడం ఒక అపూర్వసంగమం. అదొక చరిత్రాత్మక కలయిక. కేరి ఆనందానికి అవధులు లేవు. ముద్రణా పరిజ్ఞానంలో నిపుణుడైన మరో వ్యక్తి రావడం యాదృశ్చికం కాదు. దైవనిర్ణయం, విలియంకేరి సువార్త సేవా జీవితంలో అనూహ్యమైన మలుపు.

విలియం వార్డ్ రాకతో మానసికంగా మరో లోకానికి వెళ్ళిపోయిన కేరి తాను స్వాగతించిన వార్డ్ నిముషాల తరబడి తన కౌగిలిలో నలిగిపోతున్న విషయం మరిచిపోయాడు. విడిపోయి, నింపాదిగా గడ్డిబాటన ముందుకు సాగుతున్నప్పుడు, సంభాషణలోకి దిగారు.

"అవును వార్డ్! ఇదంతా పూర్తిగా ఊహించని సంఘటన. మిషనెరీలను కొందరిని పంపమని నేను ఫుల్లర్ గారికి చేసిన విన్నపం ఆయన మన్నిస్తాడని, అది నీవేనని నేను నమ్మలేకపోతున్నాను" వార్డ్ భుజంపై తడుతూ అన్నాడు కేరి.

"పొరబడుతున్నారు. నన్నొక్కడినే, బోధించడానికి పంపాడని ఎందుకనుకుంటున్నారు? నాతో పాటు మరో మూడు కుటుంబాలు ఓడ దిగారు. గ్రాంట్ కుటుంబం, బ్రాండ్‌సన్ కుటుంబం, మార్ష్‌మన్ కుటుంబంతోనే నేనూ రాగలిగాను. మార్ష్‌మన్ భార్య హేనా సృజనాత్మకమైన వ్యక్తి. చాలా విషయాల్లో నేర్పరిగా ఆమె ప్రసిద్ధి చెందింది. కాని భారతదేశంలో అడుగుపెట్టడానికే మేము ఎన్నో అవస్థల నెదుర్కోవలసి వచ్చింది. ప్రయాణ ప్రారంభంలో చార్లెస్ గ్రాంట్ అనే స్నేహితుడు మన వాళ్ళకు ఒక సూచిక అందించాడు. కలకత్తా పట్టణం ప్రతి అంగుళం మేర ఈస్టిండియా కంపెనీవారు ఆధీనంలో ఉందని, అధికార పత్రాలు సరిగాలేని అగంతకులకు ప్రవేశముండదని, నిర్దాక్షిణ్యంగా త్రిప్పి పంపుతారని సలహాయిచ్చాడట. గనుక డేనిష్ వారి సెటిల్‌మెంట్‌లో ఉన్న సెరంపూర్‌లో దిగడమే శ్రేయస్కరమని కూడా చెప్పాడట. అందుకని నెలల తరబడి ప్రయాణం చేసి దిక్కులేని చోట ఓడదిగాం. మమ్మునాహ్వా నించేందుకు, మార్గదర్శకమయ్యేందుకు పురుగు కూడా కనిపించలేదు. సెరంపూర్‌లోనే ఒక చిన్న సాధారణ హోటల్లో దిగిపోయాం. మీ విషయం తెలుసుకొని నేనిలా బయలుదేరి వచ్చాను. ఇక, వారి విషయమెలాగుందో దేవునికే తెలియాలి" తలవంచుకునే మాట్లాడుతున్నాడు వార్డ్.

విలియంకేరి గుండె బరువెక్కింది. అపరాధమేదో తన మూలంగానే జరిగినట్టుగా బాధపడిపోయాడు. వార్డ్ చేయి తన చేతిలోకి తీసుకొని, "ఐయామ్ సారీ! జరిగింది ఘోరమే. నా అభ్యర్థన మేరకే ఫుల్లర్‌గారు మిమ్మల్ని పంపించాడు. మిమ్మందరినీ ఆహ్వానించవలసిన బాధ్యత నాకుంది. కానీ, నేనశక్తుడ్ని. నాకు ముందుగా ఏ సమాచారము పంపకపోవడం, అర్థాంతరంగా మిమ్మల్ని కట్టగట్టి ఓడలో పడేసి పొండి! ఇండియాలో దిగండి! అని తరమడం మిషనెరీ సొసైటీవారు చేసిన అన్యాయం" అని నొచ్చుకున్నాడు కేరి.

"ఇంతకూ బెంగాలి భాషలో ప్రవేశం సంపాదించు కున్నారా?" అని అడిగాడు.

"పరవాలేదు, నేనూ పిల్లలూ కూడా ఆ పనిలోనే ఉన్నాం. దానితోపాటు ఈ భారతీయ భాషలకు తల్లిలాంటి భాష సంస్కృతంలో కూడా కొద్దిపాటి పాండిత్యం

అలవర్చుకున్నాం. నీకో విషయం చెబితే ఆశ్చర్యపోతావు. నేనీపాటికే మార్కుసువార్త బెంగాలిలోకి తర్జుమా చేశాను. ఈ మధ్యనే, థామస్, ఫౌంటెయిన్, ఫెలిక్స్ సహకారంతో కొత్తనిబంధన అనువాదం ముగించాను. ఎవరైనా ఈ రెండు భాషలపైన అధికార స్థాయి ఉన్నవారికి చూయించాలి" అంటూ పరిసరాలు పరికించి "మనకు తెలియకుండానే చాలాదూరం నడిచాం. వెళదాం... తిరిగి ఇంటికెళదాం. నీ భోజనం సంగతి యోచనకూడా రాలేదు" అంటూ వెనక్కు మళ్ళాడు కేరి. ఆయనతో పాటే వార్డ్.

తెల్లవారుతుండగానే ఇద్దరూ సెరంపూర్ ప్రయాణమయ్యారు. ఈపాటికే సెరంపూర్‌లో ఉన్న మిషెనరీలు డేనిష్ గవర్నర్ కల్నల్ "బీ" కి పరిచయమవడం ఆయన వారికి రక్షణ కల్పిస్తానని, వారి ఉద్యమాన్ని ప్రోత్సహిస్తానని ఒప్పంద పడడం జరిగిపోయింది. కేరి, వార్డ్ వారిని కలుసుకన్నాక అందరూ కలిసి గవర్నరు దగ్గరకెళ్ళి తమ ఆశలూ, ఆశయాలూ విన్నవించుకున్నారు. మొత్తానికి వారికి రక్షణ, భద్రత లభించినా, మిషనెరీ ఉద్యమం ఎటునుండి ప్రారంభించాలి. ఏ చర్యతో ప్రారంభించాలి అనే విషయంలో కేరి ఉత్తర బెంగాల్‌లో, ఇంతవరకూ తాను చేసిన పనులూ, పరిచర్యలూ వారికి సవ్యంగా వివరించాడు. ఏ పని ప్రారంభించాలన్నా ముందు ఉండడానికో స్థావరం కావాలి. అదీ వారి మిషనెరీ కార్యక్రమాలకు సెరంపూర్ కేంద్రమై ఉండాలి. ముందుగా విలియం కేరి దీనాజ్‌పూర్‌లో నడుపుతున్న చర్చిస్కూల్, మెడికల్ సెంటర్, తాత్కాలికంగా మూసివేసి సెరంపూర్ చేరుకోవడం, వారి తీర్మానాల్లో ప్రథమ స్థానమైంది. అలాగే జరిగిపోయింది.

**సెరంపూర్ :** సెరంపూర్ కలకత్తాకు 20 మైళ్ళ దూరంగా హుగ్లీనది తీరంలో ఉంది. కలకత్తాకు, సెరంపూర్‌కు అంతగా భౌగోళిక వైరుధ్యం లేకున్నా ఆ రెండు ప్రదేశాలకు కొన్ని ప్రత్యేకతలున్నాయి. మనం ప్రస్తావించు కాలానికి, కలకత్తా ఈస్టిండియా కంపెనీ ఆధ్వర్యంలోనూ, సెరంపూర్, డేనిష్ వారి స్వాంతంగనూ అలరారుతున్నాయి. కలకత్తాలో ఈస్టిండియా కంపెనీ, తమ స్వదేశమైన ఇంగ్లాండు పౌరులకు గూడా ప్రవేశం నిషేధించింది. అందుకే కేరి ఒక కర్మాగారపు పర్యవేక్షుని ముసుగులో ఉంటూ, చాటుచాటుగా తన సువార్త సేవ చేసుకోవలసి వచ్చింది. అందుకు కారణం ఈస్టిండియా కంపెనీవారి స్వార్థం. ఇంగ్లాండు దేశీయులైనా మిషనెరీలుగా బెంగాలులో చేరి క్రైస్తవ మతం బోధిస్తూ, మతమార్పిడులు మొదలెడితే, అక్కడున్నా హిందువుల కోపానికి కారకులవడం సంభవిస్తే, తమ ఉనికికి, మనుగడకు వ్యాపారానికి, అధికారం చెలామణికి, ముప్పురాగలదేమోనని కెంపెనీవారి భయం. వారికి కావలసింది వ్యాపారం, అధికారం. అంచెలంచెలుగా రాష్ట్రాన్ని, ఆ పైన దేశాన్ని స్వంతం చేసుకోవాలనుకునే వారికి, దేవుడూ, దెయ్యమూ లెక్కలోనివికావు. కాని, డేనిష్ వారి ఆశలకు అవధులున్నాయి. పరిమితులున్నాయి. వారికి క్రీస్తు దేవుని పట్ల భక్తి, భయము రెండూ ఉన్నాయి. వారిది వ్యాపార దృష్టి మాత్రమే! ఉపాధితో పాటు, విశ్వ మానవతకూ ప్రాధాన్యమిచ్చారు. అన్నిటికీ మించి వారికి సాటి యూరోపియన్ల పట్ల ఆత్మీయతా భావముంది. మన మిషనెరీలకు కలకత్తాలో ప్రవేశం దొరక్కపోవడానికి, సెరంపూర్‌లో స్వాగతం లభించడానికి అవే కారణాలు.

కేరి ఎన్నో ప్రదేశాలు సంచరిస్తూ నిలకడలేని, ముందేమిటో తెలియని అయోమయ జీవితానికొడిగట్టినా, చివరకు దేవుడు నిర్ణయించిన వాగ్దాన భూమికి చేరుకున్నాడు. సెరంపూర్ పట్టణం కేరికి బాగా నచ్చింది కూడా. ముందుగా ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకున్నా, అక్కడ అసంతృప్తి జీవితమే గడిపాడు. తాత్కాలికమేగా అని సరిపెట్టుకున్నాడు. కాని, ప్రతి నిమిషమూ మరో అనువైన స్థావరం కోసం వెదుకుతూనే ఉన్నాడు. నచ్చిన స్థలం కనిపించింది. 800 పౌండ్లకు ఓ ఇల్లు బేరం చేశాడు. అందులో సగం ధనం కూడా లేకున్న దేవుని పైనే భారం వేశాడు. మిషనెరీ సొసైటివారు ఆదుకున్నారు. "మిషన్ చర్చిగా" భవిష్యత్తులో పిలువబడిన ఆ ఇల్లు వారి సొంతమైంది. ఆ ఆస్థుల సర్వహక్కులూ బి.ఎం.ఎస్. వారివే! కేరి తదితరులు దానిలో ఉచితంగా నివసిస్తూ అనుభవించేవారు మాత్రమే!

# హగ్గయి

హగ్గయి అంటే "విందు దినమున పుట్టినవాడు" లేక "దేవుని విందు" అని భావన.

హగ్గయి గ్రంధము బైబిలులోని గ్రంధములలో ముప్పయి ఏడవ గ్రంధము. హగ్గయి తల్లిదండ్రుల వివరాలేవీ మనకు తెలియవు. యూదులును నెబుకద్నెజరు బబులోనులోనికి చెరగా తీసుకొనిపోయిన తర్వాత బబులోనులో ఇతను జన్మించియుండవచ్చును.

కోరెషు రాజు కాలములో యూదులు యెరూషలేమునకు తిరిగివచ్చిన తర్వాత యెరూషలేమునకు పంపబడిన మొదటి ప్రవక్త హగ్గయి. బబులోను నుండి మొదటి విడతగా రాజవంశమువాడైన పయెల్తియేలు కుమారుడైన జెరుబ్బాబెలు నాయకత్వములో శిధిలమైన యెరూషలేము దేవాలయమును కట్టనారంభించినపుడు యూదుల శత్రువుల వలన వారి ఫిర్యాదుల వలన దేవాలయము కట్టడం పద్నాలుగు సంవత్సరములు నిలిచి పోయింది. తర్వాత దర్యావేషుల పరిపాలనలో రెండవ సంవత్సరమున యెరూషలేము దేవాలయమును బాగు చేయుటకు అవకాశము కలిగినది. ప్రజలను ఉత్తేజపరచ డానికి దేవుడు హగ్గయిని బలపరిచాడు.క్రీ.పూ.521లో రాజైన దర్యావేషు ఏలనారంభించిన రెండవ సంవత్సరము యెరూషలేమును కట్టుటకు ఆజ్ఞ ఇవ్వబడింది. అంటే యూదులు బబులోనును విడచి యెరూషలేము వచ్చి పదహారు సంవత్సరములు అయినవి. ఆ సంవత్సరము ఆరవనెలలో మొదటి దినమున హగ్గయి ప్రవచనమెత్తి మాట్లాడారు. ఆరవనెలలో హెబ్రూలో 'ఎలూల్' అంటారు.

అప్పుడు దావీదు వంశస్థుడైన జెరుబ్బాబెలు యూదులకు గవర్నరుగాను – జెరుబ్బాబెలు పర్షియా రాజు క్రిందనే పనిచేయవలసి ఉంది. అయినప్పటికి జెరుబ్బాబెలు యెరూషలేములో స్వతంత్రించి పనిచేయడానికి వీలుంది.

అదేవిధంగా శెరయా కుమారుడైన యెహోషువ ప్రధాన యాజకునిగా బాధ్యతలు తీసుకున్నారు. నెబుకద్నెజరు యూదామీద దండెత్తి వచ్చినపుడు ఈ శెరయా యెరూషలేములో ప్రధాన యాజకునిగా ఉన్నాడు. శెరయాను బంధించి తీసుకొని వెళ్ళి 'రిబ్లా' పట్టణములో చంపారు.

యిర్మియా ప్రవచనము ప్రకారము యెరూషలేమునకు దేవుడు నిర్ణయించిన డెబ్బయి సంవత్సరములు విశ్రాంతి ఇంకా పూర్తి కాలేదు. యెహోవా మందిరము కట్టించుటకు సమయమింక రాలేదని జనులు చెప్పుకున్నారు.

అయితే నెబుకద్నెజరు యూదాను ఆఖరిసారి ముట్టడించినప్పటికి, ఇప్పుడు అరవై తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినవి. దేవాలయము పాడైయుండగా మీరు మీ ఇండ్లను బాగా కట్టుకొని నివశించడం లేదా అని హగ్గయి అడుగుతున్నది. అతని ప్రవచనాలన్నీ తర్వాత కొన్ని నెలల లోనే వెలువడ్డాయి. హగ్గయిని గురించి ఎజ్రా 5:1, 6:14లో చెప్పడం గమనిస్తాము. అదేవిధముగా జకర్యా ప్రవక్త కూడా హగ్గయి కాలములో దేవాలయ పునర్నిర్మాణము గురించి ప్రవచించుట చూస్తాము.

పాతనిబంధనలోని కొందరు ప్రవక్తలవలె హగ్గయి కూడా దేవాలయము బాగుచేసిన తర్వాత క్రీ.పూ.516లో ప్రతిష్టించే కార్యక్రమములో పాల్గొన్నాడు. యూదుల చెర తీరిన తర్వాత వ్రాయబడిన మూడు ప్రవచన గ్రంధములో మొదటిది హగ్గయి . తర్వాత జకర్యా – మలాకి. హగ్గయి రెండు అధ్యాయములలో (ముప్పయి ఎనిమిది వచనాలలో) ముగించబడింది. హగ్గయి మరణమైన తరువాత అతని శిష్యులు ఈ ప్రవచనములను సమకూర్చారని భావిస్తారు.

అతని ప్రవచనాలన్ని దేవుని వాక్కు ప్రత్యక్షమై అని ప్రారంభించబడినందున ఖచ్చితమైన సమయమును సూచించినవి. కనుక హగ్గయి మొదటి ప్రవచనము ఆగష్టు నెల 29, క్రీ.పూ. 520లో జెరుబ్బాబెలుకు ప్రధాన యాజకుడైన యెహోషువకు చెప్పాడు. పర్వతములెక్కి మ్రానులు తీసుకొనివచ్చి అన్నట్లు ఉంటుంది. అప్పుడు వారు తమ దేవుడైన యెహోవా మాటలు ఆలకించి... యెహోవా యందు భయభక్తులు పూనిరి. హగ్గయి నాలుగు సార్లు ప్రవచించాడు. హగ్గయికి చారిత్రాత్మక నిరూపణ ఉంది.

# సువార్తికుడిగా జాన్ డేవిడ్ 

అరుణ్‌కుమార్ కె. మహంతి, డైరెక్టర్, ఎ.ఎం.జి. ఇండియా ఇంటర్నేషనల్

**సువార్తికులకు ప్రోత్సాహకాలు :**

సువార్త సేవ అంటే పూలబాట కాదు. ఎన్నో ముళ్ళు దాటి ముందుకుసాగవలసి ఉంది. దేవుని సేవకే అంకితం అయిన సేవకులు, దేవుని సేవే కాక అదే సమయములో తమ కుటుంబాన్ని కూడా పోషించవలసిన బాధ్యత ఉంది. కుటుంబమంటే భార్య, ఇద్దరుముగ్గురు పిల్లలే కాక, భార్య భర్తల ఇద్దరు తల్లిదండ్రులు, వయసుడిగి పని చేయలేక, వ్యాధులతో సతమతమవుతూ ఉన్నవారు కూడా.

ఆదివారం తప్ప మిగిలిన అన్ని రోజులలో ఉదయకాలంలో సేవకులు ఏదో ఒక ప్రదేశంలో సువార్త సాగిస్తూ ఉంటారు. ఆదివారం నాడు మాత్రం తమ సంఘంలో తమ సంఘస్తులకు దేవుని వాక్యాన్ని అందించ వలసి ఉంటుంది. స్త్రీల కూటములు, యౌవనుల కూడికలు, పిల్లలకు బడి మొదలైనవి, కూడా మిగిలిన రోజులలో ఏదో ఒక రోజున నడిపించవలసి ఉంటుంది. వీటికి అదనంగా సంఘస్తుల పెళ్ళిళ్ళు, భూస్థాపన కార్యక్రమాలు, కృతజ్ఞతా కూడికలు జరిగిస్తూ బాధలో ఉన్నవారిని, వృద్ధులను రోగులను సందర్శిస్తూ వారి కొరకు ప్రార్థించవలసి ఉంటుంది. ఇవికాక వీరు ఎలా లేదన్నా 5 నుండి 10 గ్రామాల (25 కి.మీ.ల లోపు) వరకు వారి వారి ఆహ్వానం మేరకు సందర్శించవలసి ఉంటుంది.

గ్రామాలలోని సంఘస్తులను, పట్టణాలలోని సంఘస్థులను పోల్చలేము. వీరు ఆదివారపు ఆరాధనలో ఇచ్చు కానుకలు చాలా తక్కువ. ఎందువల్లనంటే వీరంతా వ్యవసాయ కూలీలు. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితి వీళ్ళది. ఇక పంటలు లేని సమయం అయితే కనీసం ఒక్క పూట కూడా తిండి దొరకని పరిస్థితి.

అందువల్ల ఇటువంటి గ్రామాలలో పనిచేయు సేవకులు తమ భార్య, పిల్లలను కూడా రోజు కూలికి పంపించవలసి వస్తుంది. వీరికి ఎటువంటి స్వంత భూములు ఉండవు. అందువల్ల వారంలో చాలారోజులు ఇటువంటి సేవకుల కుటుంబం ఆకలితోనే గడపవలసి ఉంటుంది. అకస్మాత్తుగా జబ్బు పడితే వైద్యం చేయించు కోవడానికి కూడా దిక్కులేని దయనీయ స్థితి వీరిది.

మేమేదైతే నెల నెలా వీరి సహాయార్థం ఇస్తున్నామో అది మహా అయితే వారం రోజులకు సరిపడుతుంది. నెలలో మిగిలిన వారాలన్ని చాలా వరకు ఆకలితోనే గడపవలసి వస్తుంది. ఇన్ని అడ్డంకులు ఎదురైనా వీరు తమ సేవను కొనసాగిస్తూనే ఉన్నారు. దీనికి కారణం వీరంతా దేవుని సేవకై దేవునిద్వారా ఆజ్ఞాపించబడినవారు.

పైన చెప్పినవన్నీ సువా॥ జాన్‌డేవిడ్‌గారు తమ స్వంత అనుభవం ద్వారా తెలుసుకున్నవి. అందువల్ల ఆయన ఇటువంటి సేవకులకు ఎంతో ప్రేరణ కలిగిస్తూ వారికి ఈ క్రింది విధంగా సహాయాన్ని అందజేస్తున్నారు.

ఏరియా ఎల్డర్ అను ప్రతి వారికి ఒక మోటారు సైకిల్ ఇవ్వడం జరిగింది. ఎందువల్లనంటే వీరు ఎగుడు దిగుడు రహదారులలో, అసలు సరైన రహదారే లేని ప్రదేశాలలో ఎంతో దూరం ప్రయాణించవలసి వస్తుంది. 301 మంది సేవకులకు సైకిళ్ళు ఇవ్వడం జరిగింది. దీనికి కారణం కుగ్రామాలలో ప్రధానమైన ప్రయాణ సాధనాలు ఇవే. ప్రతీ ప్రధానమైన సంఘానికి ఒక గ్యాస్‌లైటు, ఒక డ్రమ్ము, వైద్యసదుపాయం, సేవకుల కుటుంబ సభ్యులకు దుస్తులు మరియు సేవకులకు ప్రతి సంవత్సరం రెండు జతల దుస్తులు ఇవ్వడం జరుగుతుంది. ఇంతేకాక సేవకుల పిల్లలకు ఎ.ఎం.జి. రెసిడెన్షియల్ స్కూల్లో ఉచిత విద్య అందించడం జరుగుతుంది.

**క్రిష్టియన్ అసెంబ్లీ (చిలకలూరి పేట) :**

**ప్రారంభము :** ఇది చిన్న పరిమాణంలో ప్రారంభమై నేటికి అనూహ్యమైన ఘన పరిమాణానికి చేరుకున్న సంఘం. డాక్టర్ సత్యవేదమ్మగారు ఆమె హాస్పిటల్‌లోని సిబ్బంది, రోగులు, రోగుల బంధువులను ఉద్దేశించి ప్రతి ఆదివారం చర్చి నిర్వహించేవారు. అది మైలవరపు గుండయ్య గారి సత్రంలో హాస్పిటల్ ఉన్నప్పుడు ఆ వరండాలో జరిగేది. జాన్ డేవిడ్‌గారితో ఆమె వివాహము

జరిగిన తరువాత ప్రార్ధనా మందిరముగా అదే ఆవరణలో ఒక పాక ఆవిర్భవించింది. గుండయ్య తోటలో హాస్పిటల్ సొంత భవనాలను సంతరించుకున్న తరువాత 1969లో ఈ సంఘ భవనానికి పునాది వేయబడింది. బాల్కనీతో సహా అందంగా తయారైన ఈ భవనం ఇటీవల కొన్ని మార్పులు చేయబడి ఒక వేయిమందికి పైగా ఆరాధనకు కూడుకునే చర్చిగా రూపు దిద్దుకున్నది. ఇందులో ప్రతినిత్యం ప్రార్ధనలు, సంఘానికి సంబంధించిన అనేక ఇతర కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతూ ఉంటాయి. ఆ వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

**కార్యక్రమాలు :** ఆదివారం ఉదయం 7:30 గంటలకు సండేస్కూలు (ఆదివారపు బడి) పదిగంటలకు ఆరాధన, సాయంత్రం నాలుగు గంటలకు యవ్వనస్తుల కూడిక. మంగళవారం రాత్రి ఏడున్నర గంటలకు స్త్రీల కూడిక. బుధవారం ఏడున్నర గంటలకు వాక్యకూడిక, గురువారం నాలుగున్నర గంటలకు వృద్ధుల కూడిక. శనివారం రాత్రి ఏడున్నర గంటలకు విజ్ఞాపన ప్రార్ధన కూడిక. వారములో సంఘ కూడికలు ఈవిధముగా జరుగుతూ ఉంటాయి. అదేవిధముగా విశ్వాసుల గృహాల దగ్గర పుట్టుక దినాల కూడికలు, జ్ఞాపకార్ధ దినాల కూడికలు మరియు స్తుతి కూడికలు ఈసంఘంలో తరచుగా జరుగుతుంటాయి. సంఘ కూడికలు మరియు గృహ కూడికల ద్వారా విశ్వాసులకు సమృద్ధికరమైన జీవవాక్యము అందించబడుతుంది. ఈ కూడికలలో పాపక్షమాపణ నిమిత్తమై మారుమనస్సు పొంది రక్షింపబడిన వారికి బాప్తీస్మములు ఇవ్వడం జరుగుతుంది. 2003-04 సంవత్సర కాలంలో సుమారు రెండు వందల మంది బాప్తీస్మము తీసుకున్నారు.

ఈ సంఘ పరిచర్య ద్వారా కొన్ని వేలమంది రక్షింపబడి విశ్వాస జీవితములో జీవిస్తున్నారు. మరియు కొంతమంది దైవసేవకులుగా దేవుని సువార్తను ప్రకటిస్తూ నశించిన ఆత్మలను రక్షిస్తూ ఉన్నారు. ఈ సంఘము ద్వారా చిలకలూరిపేటలోనూ మరియు ఇతర చుట్టు ప్రక్కల గ్రామాలలో కరపత్రికలు, క్రొత్తనిబంధనలు, పరిశుద్ధ గ్రంధములు పంచిపెడుతూ వీధి సువార్త జరిగిస్తున్నారు.

**మీటింగ్స్ :** సంఘసభ్యుల ఆత్మీయ అభివృద్ధి, ఉజ్జీవము, నూతన దర్శనము, భారము కొరకై మూడు నాలుగు దినములు ప్రతి సంవత్సరము మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. విడివిడిగా స్త్రీలకు, యవ్వనస్తులకు మరియు సంఘానికి ప్రత్యేకముగా కూడికలు జరుగుతాయి. ఈ కూడికలకు చిలకలూరిపేటలో ఉన్న అన్ని సంఘాల వారికి ఆహ్వానము పంపబడుతుంది. ఈ కూడికలలో సువా॥ ఎస్. జాన్‌డేవిడ్‌గారు, బ్రదర్ అరుణ్ కుమార్ కె. మహంతి గారు మరియు ఆహ్వానించబడిన గొప్ప గొప్ప దైవజనులు దేవుని వాక్యాన్ని అందిస్తారు.

**ప్రచురణ :** చిలకలూరిపేటలో ఉన్న సంఘ సభ్యులు మరియు ఇతర సంఘాలలో ఉన్నవారు పాటలు పాడుకోవడానికి "రక్షణ సునాదములు" అనే పాటల పుస్తకము క్రొత్త, పాత పాటలతో కలిపి కొన్ని వేల పుస్తకాలు ముద్రించడం జరిగినది. ఎన్ని వేలు ముద్రించినా ఇంకా కొరతగానే ఉన్నాయి.

క్రిస్‌మస్ సమయంలో యవ్వనస్తులకు, సండేస్కూలు విద్యార్ధులకు ఆటలపోటీలు పెట్టి గెలిచిన వారికి బహుమతులు సండేస్కూలు క్రిస్‌మస్ ఫంక్షన్‌లో ఇవ్వడం జరుగుతుంది.

క్రిస్టియన్ అసెంబ్లీ సువార్త సేవా పరిచర్య కొరకు సంఘ ఆత్మీయ అభివృద్ధి కొరకు, నూతన ఆత్మలు రక్షింపబడి దేవుని సంఘములో దినదినము చేర్చబడుట గూర్చి ప్రార్ధించండి.

**"వీరు అపోస్తలుల బోధయందును, సహవాస మందును, రొట్టె విరుచుట యందును, ప్రార్ధన చేయుట యందును ఎడతెగక యుండిరి" అపో.కా. 2:42.**

**కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు, హెచ్చరించుచూ, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరియెక్కువగా అలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచించుము" హెబ్రీ 10:24,25**

# వాక్యంలోని వనితలు

- శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు

**ఘనురాలు :-** షూనేము అనే ఒక పట్టణంలో ఒక స్త్రీ ఉంది. ఆమె బాగా ధనవంతురాలు. వారికి బాగా ఇళ్ళు, పొలాలు ఉన్నాయి. భర్త ముసలివాడు. పిల్లలు లేరు. బైబిల్లో ఆమె పేరు లేదు గాని అందరు ఆమెను ఘనురాలు అంటారు. బహుశ ధనవంతురాలనేమో!

ఆమె ధనంలో మాత్రమే ఘనురాలు కాక దైవభక్తి లోను ఘనురాలే. ఆతిథ్యం చేయడంలోనూ ఘనురాలే.

ప్రవక్తయైన ఎలీషా షూనేము పట్టణానికి తరచుగా వచ్చినపుడు ఆమె తన ఇంటిలోనే అతనికి భోజనం సిద్ధం చేస్తూండేది. అలా చాలాసార్లు ఆమె ఇంటిలో భోజనం చేస్తుండేటప్పుడు ఆమెకు ఒక తలంపు కలిగింది. వెంటనే తన భర్తతో విషయం చెప్పింది.

"మన ఇంటికి వచ్చుచు పోవుచున్నవాడు భక్తిగల దైవజనుడని నేనెరుగుదును. కావున మనము అతనికి గోడమీద ఒక చిన్న గది కట్టించి అతని కొరకు మంచము, బల్ల, పీట, దీపస్తంభము నుంచుదము. అతడు మన యొద్దకు వచ్చునపుడెల్ల అందులో బసచేయవచ్చును" అని చెప్పెను. (2రాజులు 4:10).

తన భర్త ఆజ్ఞ తీసుకోవడంలో ఆమె తన భర్తకు లోబడిన విధానం తెలుస్తుంది. ఆయన సహకారంతోనే ఎలీషా కొరకు ఒక గది కట్టించి, అందులో సమస్త సౌకర్యాలు సిద్ధం చేసింది. ఎలీషా ఆ పట్టణంలోకి వచ్చినపుడెల్లా మంచి భోజనంతో పాటు సమస్త సౌకర్యాలతో కూడిన గదిలో చక్కగ విశ్రాంతి తీసుకుంటూ ఉన్నాడు. అందుకే ఆమెకేదైనా ఉపకారం చేయాలని ఎలీషా తలంచి తన సేవకుడైన గెహజి ద్వారా ఆమెను పిలువనంపించాడు. ఆమె వచ్చి అతని ముందు నిలువబడింది.

"నీవు ఇంత శ్రద్ధాశక్తులు చూపిస్తున్నావు నీకు నేనేం చేయాలి? రాజుతోనైనా సైన్యాధిపతితో నైనా నిన్ను గూర్చి నేను మాటలాడాలని కోరుతున్నావా?" (2రాజులు 4:13) అని ఆమెను అడిగాడు. ఇదే అవకాశంగా ఆమె ఏదైనా కోరుకోవచ్చును గాని ఆమె ప్రతిఫలాన్నాశించి అతనికి సేవలందించడం లేదు. కాని దేవుని యందు భయభక్తులు గలదై దైవజనుని ఆదరించి ఆతిథ్యమిచ్చింది. అందుకే ఆమె వెంటనే ....

"నేను నా స్వజనులలో కాపురమున్నాను" అని (13) జవాబిచ్చింది.

నిస్వార్ధముతో ఆమె చేస్తున్న సేవ త్యాగపూరిత మైనది. ఏ మాత్రము ప్రతిఫలం ఆశించలేదు. ఒకవేళ ఆ ఉద్దేశ్యంతో ఆమె చేయకపోయినా ఇప్పుడు వచ్చిన అవకాశం కూడా ఉపయోగించుకోలేదు. అవకాశం కోసమే దగ్గరకు చేరేవారు చాలామంది ఉంటారు. అవకాశాలు బాగా ఉపయోగించుకొని అవసరాలు తీరాక వారి ముఖం కూడా చూడని వారు ఎంతమందో! అందుకే ఈమె నిస్వార్ధంలో కూడా ఘనురాలుగ ఎంచబడింది. అయితే గెహజీ ఈ అవకాశం ఆమె పోగొట్టుకోవడం ఇష్టంలేక తానే "ఆమెకు కుమారుడులేడు, ఆమె భర్త ముసలివాడు" (14వ) అని చెప్పాడు. వెంటనే ఎలీషా ఆమెను పిలిచి

"మరుసటి యేట ఈ రుతువున నీ కౌగిట కుమారుడుండును" అని (16వ) ఆమెతో చెప్పాడు.

తర్వాత ఆమె గర్భవతియై కుమారునికి జన్మనిచ్చింది. దేవునియందలి ఆమెకున్న భయభక్తులు, భర్తకు లోబడే వినయవిధేయతలు, నిస్వార్ధ గుణమూ ఆమె గొడ్రాలి తనాన్ని పోగొట్టి ఒక కుమారునికి తల్లిగా చేశాయి.

కొన్నాళ్ళ తర్వాత ఆ కుమారుడు తండ్రితో కూడా పొలం వెళ్ళాడు. పనివారు పనిచేస్తుంటే చూస్తూవున్నాడు. కాని అంతలోనే ఎండదెబ్బ తగలడం వల్లనేమో తలనొప్పి ప్రారంభమై మరి ఎక్కువైంది. పిల్లవాడి బాధ ఎక్కువ కావడం చూచి పనివారితో తల్లి దగ్గరకు పంపించాడు తండ్రి. కాని ఆ కుమారుని బాధ మరింత ఎక్కువై మధ్యాహ్నం అయ్యేసరికి తల్లి ఒడిలోనే ప్రాణం విడిచాడు. తల్లి బాధ ఓర్వలేనిది కదా! అందులో లేక లేక పుట్టిన కొడుకు. అయినా ఆమె గుండె నిబ్బరం చేసుకుంది. గగ్గోలు పెట్టి ఏడ్చి గందరగోళం చేయకుండా దుఃఖమంతా గుండెల్లోనే దాచుకొని కొడుకును

ఎత్తుకొని దైవజనుని కొరకు కట్టిన గదిలో, అతని కొరకు అక్కడ ఉంచిన మంచం మీద వానిని పండుకోబెట్టి తలుపు వేసి బయటకు వచ్చింది. దైవజనుని దగ్గరకు వెళ్ళడానికి భర్త ఆజ్ఞ తీసుకుంది. అప్పుడు భర్తకు కూడా విషయం చెప్పలేదు. భర్త – విశేషము ఏమీ లేదే ఎందుకు దైవజనుని వద్దకు వెళ్ళడం అని అడిగినపుడు "నేను పోవుట మంచిది" (24వ) అని చెప్పిందేగాని విషయం చెప్పలేదు. అది దైవ సన్నిధిలోనే మొదటిగా చెప్పుకోవాలని ఆమె కోరిక. అందుకే గాడిద ఎక్కి త్వరత్వరగా దైవజనుడైన ఎలీషా దగ్గరకు వెళ్ళింది. దైవజనుడు కర్మెలు పర్వతం మీద ఉన్నాడు. దూరము నుండి ఆమెను చూచి త్వరగా పనివాని ఆమెకు ఎదురుపంపి "నీవును, నీ పెనిమిటియు, నీ బిడ్డయు సుఖముగా ఉన్నారా?" అని అడుగమన్నాడు.

పనివాడు ఆమాట అడిగిన వెంటనే ఎంతో నిబ్బరముగా "సుఖముగా ఉన్నాము" (26వ) అని చెప్పింది. ఎందుకంటే ముందుగా దైవజనుని దగ్గర మాత్రమే చెప్పాలని ఆమె విశ్వాసంతో కనిపెట్టింది. ఆ విశ్వాసంతోనే నిబ్బరంతో సుఖముగా ఉన్నామని చెప్పగలిగింది. ఆ తరువాత కర్మెలు కొండమీద ఉన్న దైవజనుని దగ్గరకు వెళ్ళి అతని కాళ్ళు పట్టుకుంది. గేహజీ ఆమెను దైవజనుని యొద్దకు రాకుండా ఆటంక పరచాలని చూచాడు. ఎలీషా అతనిని వారించాడు. ఆమె తన బాధ దైవజనునికి తెలిపింది. అంత వరకు తన హృదయక్షోభ తన గుండెలోనే దాచుకొని వేరెవ్వరికి చెప్పలేదు. వెంటనే ఎలీషా లేచి ఆమెతో కూడా ఆమె ఇంటికి వెళ్ళాడు. తన కొరకు ప్రత్యేకింపబడిన ఆ గదిలో తన మంచం మీద మరణమైన ఆమె కుమారుడు ఉండడం చూచి ఆ గది తలుపుమూసి దేవునికి ప్రార్థన చేశాడు.

తరువాత బిడ్డమీద తన్నుతాను దాచుకొని పొడుగుగా పండుకొనగా బిడ్డకు వెట్టపుట్టి ఏడు మారులు తుమ్మి కళ్ళు తెరిచాడు. దైవజనుడు విశ్వాసముతో కూడా ఘనురాలైన ఆమెను పిలిచి బిడ్డను ఆమెకు అప్పగించాడు. ఆమె అతనికి సాష్టాంగ నమస్కారం చేసి బిడ్డను ఎత్తుకొని వెళ్ళింది.

ఏదైనా కష్టం వచ్చినపుడు అది ఎంత పెద్ద కష్టమో, దాని వలన కాదు ఎంత బాధపడిపోతున్నారో ఇరుగుపొరుగు వారికి, ఇతరులకు, వివరించి, వివరించి చెప్పి పెద్దగోల చేసుకోవడం చాలామందికి అలవాటే. అంతా దేవునికి అప్పగించి దేవుని దగ్గరే మన హృదయాన్ని కుమ్మరించుకోవడం ఎంతో అవసరం కదా!

**మనుష్యులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు** (కీర్తన 118:8,9) అను వాక్యం ఎంత సత్యమైనది!

అందుకే ఈ షునేమీయురాలు ధనములో మాత్రమే ఘనురాలు కాక దేవునియందు భయభక్తులలో ఘనురాలు. దైవజనులను గౌరవించడంలో ఘనురాలు. భర్తకు లోబడిన వినయ విధేయతలలో ఘనురాలు. నిస్వార్థ పరిచర్యలో ఘనురాలు. విశ్వాసములో ఘనురాలు. దైవసన్నిధికి ప్రాముఖ్యత నివ్వడంలో ఘనురాలు. అందుకే ఆమె ఘనురాలుగా ఎంచబడి గొప్ప ఆశీర్వాదాలు పొందింది. గొడ్రాలుగ ఉన్న ఆమె సంతుగల తల్లిగా ఆశీర్వదింపబడింది. చనిపోయిన కుమారుని ప్రాణంతో తిరిగి పొందింది.

ఏడు సంవత్సరములు ఫిలిష్తీయ దేశంలో గడిపి కరువు కాలము ముగిసిన తరువాత తిరిగి వచ్చినపుడు రాజు ఆమె పక్షముగా ఒక అధిపతిని నియమించి ఆమె సొత్తు యావత్తు ఆమెకు ఇప్పించాడు.

వాక్యంలోని ఈ వనిత ఏ గుణగణాలతో ఘనురాలిగా ఎంచబడిందో తెలుసుకొని – ఆమెన్ను అనుసరించడం ప్రతి వనితకూ అవసరం. ఆలాగు చేయుటకు ప్రయత్నించుదము గాక!

**ప్రసంగములు**
**పత్రికలో**
**ప్రచురణ కొరకు**
**పంపవద్దు**

# యోగ్యురాలు 2

(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము) రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్., బి.ఇడి.

**2. వివాహం – ఉద్యోగం**: తన భవిష్యత్తు విషయమై దేవుని మీద ఆధారపడియున్న రోజులవి. దేవా! నన్ను మీకు అంకితం చేసుకున్నాను అని ప్రార్థించెను. టీచర్ ట్రైనింగ్ ముగించి స్వగ్రామమునకు వచ్చెను. అనేకులు ఈమె సౌందర్యమును చూచి పెండ్లాడ ప్రయత్నించిరి. గాని, ప్రభుని చిత్తముపై ఆధారపడి ప్రార్థించుచుండెను. ఇంతలో దగ్గుబాడు అను గ్రామము నుండి ఒక టీచర్‌గా పనిచేయు యువకుడు సంతోషమును పెండ్లాడగోరి పెద్దలను పంపెను. అమ్మమ్మగారు చాలా గట్టిది. దారినపోయే వారందర్నీ తన ఇంటికి రానివ్వదు. అనేకులగు గ్రామస్తులకు కూడా న్యాయం తీర్చే పెద్దరికపు స్త్రీ. దగ్గుబాడు నుండి వచ్చిన పెద్దలు అమ్మా! మా అబ్బాయి ఎర్రటివాడు, మంచివాడు, పిల్లనివ్వమని అడిగారు. ఆ రోజంతా అదే ప్రయత్నం.

ఆమెగారు మాత్రం పట్టువదలలేదు. ఆ రాత్రి గడిచింది. యువకుడు మోషే పిల్లనివ్వనన్నందుకు చాలా విచారములో పడెను. ఉదయకాలం ముఖం కడుగుకొనుచు – పండ్లు తోముకొనుచు సుమారు పది గంటల వరకు ఎటు తోచకవుండెను. ఇంతలో చింపిరమ్మగారి మనసు కరిగింది. అబ్బాయి! త్వరగా ముఖం కడుగుకొని, భోజనం చెయ్యమన్నది. అందుకు ఆ యువకుడు పిల్లనిస్తేనే చేస్తానన్నాడు. ఆమె 'ఇస్తానులే, లేచి భోజనం చేయ'మన్నది. సరే! అంటూ వివాహానికి అంగీకరించి, "నిశ్చితార్థం" జరిగించారు. దగ్గుబాడుకు ఆనందముగా బయలుదేరాడు.

మోషే, మార్గంలో మేనమామతో సంభాషణ – "మామ! నేను పిల్లని చూడలేదు. మరి నీవు చూశావా?" అని అడిగెను. నేను కూడా చూడలేదే అని ఇంతలో మోషే మేనమామగారు అన్నారు. మనం చూడకపోయినా మన దగ్గుబాడతను ఒకరు చూశారంటలే, పిల్ల చక్కనిదేనట – ఫర్వాలేదులే అన్నాడట. తుదకు – పెండ్లిరోజు రానేవచ్చింది. గ్రామస్తులందరు కొత్త పెండ్లి కూతురు కోసం ఎదురు చూస్తున్నారు. పెండ్లికొడుకు మోషే మనసులో ఒకటే తొందర నేను చేసుకోబోయే అమ్మాయి అందమైనదైతే నిలచియుండి పెండ్లి చేసుకుంటాను. అందమైనది కాకపోతే తప్పించుకొని ఎటో వెళ్ళిపోదామనుకున్నాడట గాని, ప్రార్థనాపరురాలు, సంతోషమ్మ నమ్ముకొన్న దేవుడు అట్లు జరుగనీయలేదు. మోషే, ఒక పాత చినిగిన చొక్కా పంచె కట్టుకొని ఎవరో వ్యక్తివలె పెండ్లికూతురు విడిది దిగిన ఇంటికి వెళ్ళి – అమ్మాయిని చూశాడు. పర్వాలేదు, అందంగానే ఉందని వివాహానికి నిలిచాడు. ఈ వివాహం వింతగా ముగిసింది. అందరు సంతోషించారు. గుణవతియగు భార్య దొరికినందుకు మోషే ఎంతో సంతోషపడ్డాడు.

ఉపాధ్యాయ వృత్తికి తగిన తరుణము దొరికింది. స్వగ్రామంలోనే ఉద్యోగం ఖాయమైంది. క్రొత్తకాపురంలో – అత్తమామలకు లోబడి చక్కగా కాపురం జరిగించింది. మామగార్కి సంతోషమ్మ అంటే ఎంతో ఆప్యాయత. మోషే తండ్రి చెల్లి కోటయ్యగారు పెద్దమనిషి. అయితే కోడల్ని చూచి మాత్రం గౌరవించేవాడు. చిన్నపిల్లలకు పాఠములు బోధించుటలో ఎంతో నేర్పును చూపుట. కుటుంబపు క్రొత్త అనుభవములో క్రొత్త ఇంటి వాతావరణములు ఇవన్ని సర్దుకొనుటకు ఎంతో కృషి చేసినది. అణకువ గల వధువుగా సంతోషమ్మ మంచిపేరు సంపాదించుకొన్నది. ఎప్పుడు భర్తతో వివాదమునకు దిగలేదు.

**కుటుంబ జీవితం – బిడ్డలపై ప్రేమ** : దేవుడిచ్చిన కుటుంబమందు యోగ్యమైన స్త్రీగా ప్రారంభించిన జీవితమును దేవుడు దీవించెను. భార్యాభర్త లిద్దరిరువురు ఒకే పాఠశాలలో ఉద్యోగం చేయుట వలన ఎక్కువ సమయం కలిసివుండే అవకాశం ఉండేది. గాని, సంతోషమ్మ దేవుని సన్నిధిలో ఎక్కువగా గడిపెడిది. కుటుంబపు పునాది క్రీస్తే అయియుండాలని ప్రార్థించేది. ప్రతి అవసరమును దేవునికే చెప్పుకొనేది. ప్రతిదినం ఉదయం, సాయంత్రం కుటుంబ ప్రార్థనలుండేవి. దేవుని వాక్యాన్ని ఎక్కువ చదివి వివరించి బోధించేది. కుటుంబములో శాంతి సమాధానములుంచు కొనేది. పిల్లలకు ఖచ్చితమైన క్రమం నేర్పుచుండువారు. ఐదుగురు ఆడపిల్లలే గనుక కడు జాగ్రత్తగా ప్రవర్తించుటకు

నేర్పేది. చాలాసార్లు పిల్లలను శిక్షించి క్రమపరచుచుండేది. ఒక పర్యాయము పెద్దమ్మాయి జయప్రద ఎవరో అమ్మాయి గూర్చి చెడ్డగా మాట్లాడగా పిలిచి ఎన్నడు అలా చెప్పవద్దని మందలించినదట. ఆడపిల్లలు గనుక పూవులు పెట్టుకొనుటకై డబ్బులు అడిగితే అమ్మా! పూవులు సాయంత్రానికే వాడిపోతాయి. ఆ డబ్బుతో ఏవైనా ఆహార వస్తువులు కొని తినడం బలం వస్తుంది అని చెప్పేదట. పిల్లలకు డబ్బులిచ్చి హాస్టల్‌లో ఉన్నవారికి మీలో ఎవరు తక్కువ వాడుకుంటే వాళ్ళకు బహుమతి ఇస్తానని చెప్పేదట. అనగా చిన్న వయస్సులోనే పిల్లలకు "పొదుపు" చేయడం నేర్పినది. పాఠశాలకు వెళ్ళగానే సీటు దగ్గర తప్పక మోకరించి ప్రార్థించుకోండి. ఏ శోధన మీకు ఎదురుకాదు అని నేర్పినది. అలాగుననే పిల్లలందరు చేశారు. పిల్లల విద్యా కాలములో యోగ్యులుగా బ్రతుకుటకు తోడ్పడెను.

మోషేగారు పంతులు ఉద్యోగముతో పాటు పాస్టరు పని కూడా చేసేవారు. ఇంటిలో పిల్లలు, ఖర్చు ఎక్కువగుట వలన పిల్లలకు - పాస్టరు ఉద్యోగంలో వచ్చే రవిక ముక్కలు తెచ్చి ఛాతికి ఒక రంగు, చేతులకు ఒకరంగు గుడ్డలు పెట్టి ఫ్రాకులు కుట్టించేవారు. ఎవరైన ఏమిటిని అడిగితే పాస్టరుగారు ఇలా చెప్పేవారు - ఇది క్రొత్త ఫ్యాషన్ అని చెప్పి పిల్లల్ని సముదాయించేవారు. పిల్లలకు మంచి ఆహారం పెట్టాలి అనే ఆశ ఉండేది. ఎంతదూరం నుండైనా పండ్లు, ఆహారము అన్నియు తెచ్చేవారు. తన బిడ్డలు తనకంటే ఎక్కువగా చదవాలని, భక్తిపరులు కావాలని తలంచేది.

పిల్లల్ని హాస్టల్‌కు పంపేటపుడు - బస్‌స్టాండు దగ్గరకు వెళ్ళిన తర్వాత సంతోషమ్మ పిల్లలారా! మీ నాయన మీకిచ్చిన డబ్బుల్లో పదవభాగం తీసి దేవునికివ్వండి అని ఆ డబ్బుతీసి దేవునికిచ్చేది. పదవవంతు తప్పక దేవుని కివ్వాలని శ్రద్ధతో నేర్పించేది. ఇంటిలో సువార్తీకులు, పాస్టర్లు ఎవరు వచ్చినా వారందరు సంతోషమ్మగారి బంధువులు మిగిలిన బంధువులు ఎవరు వచ్చినా మోషేగారి బంధువులుగా ఎంచబడేవారు. ఎంతో ప్రేమ, ఐక్యత నిలిచి యుండేవి. పిల్లలందరి కొరకు ప్రత్యేకముగా ప్రార్థించేది. వారికి కలిగే శోధనలు, వారి పొరపాట్లు, వారి తలంపులు ప్రభువు సంతోషమ్మకు చూపించేవాడట. వారిని వెంటనే పట్టుకొని అడిగి దిద్దేది. కొన్నిసార్లు పిల్లలకు వారి తప్పులు చూపుతూ ఉత్తరాలు వ్రాసేది. ప్రేమ ఉండేదిగాని పొరపాటు కనబడితే గట్టిగా మందలించేది. పిల్లలు పరీక్షలు వ్రాసి ఎండాకాలం సెలవులకు రాగానే, ఎవరెవరు పరీక్షలో పాసగుదురో, అన్ని వివరాలు సంపూర్తిగా చెప్పుచుండేది. దేనిలో తక్కువమార్కులు వస్తాయో ప్రార్థించి చెప్పేది. సామెతలు 31:27లో నున్నట్లు ఆమె తన ఇంటివారి నడతలు బాగుగా కనిపెట్టును అని యున్నట్లు ఇంటి వారి ప్రవర్తన ఎరిగి అందరిని సరిదిద్దే సుగుణవతి సంతోషమ్మ.

పిల్లల భవిష్యత్తు విషయం ప్రార్థించి వివరంగా చెప్పుచూ ఉండేది, పెద్దమ్మాయి పి.యు.సి. చదివినపుడు ఏదో ఒక సెకెండరీ టీచర్‌గానో, హెల్త్ విజిటర్‌గానో పంపాలని మోషేగారు ప్రయత్నించుచుండిరి. సంతోషమ్మ దేవుని సన్నిధిలో ప్రార్థించినది. డాక్టరు కోర్సు చదువుతుంది అని చెప్పినది. మోషే గారు మాత్రం అది డబ్బున్న వారికి కుదురుతుంది, గాని మనకు వల్లపడదు అని చెప్పారు. గాని, దేవుడు డాక్టరుగా చదువుతుందని చెప్పెను. అయ్యా! దేవుడు డాక్టరు కోర్సుకు పంపమన్నాడు అని చెప్పగా, మోషేగారు - సంతోషమ్మా! నీకొక దండం. నా దగ్గర డబ్బులులేవు. నేను దీవించలేను అని అనెను. సంతోషమ్మ మాత్రం పట్టువీడలేదు. వేరే బి.యస్.సి.లో చదువులకు చేర్చిననూ తుదకు ఒక మహమ్మదీయ సోదరుని సహాయంతో డాక్టరు కోర్సులో చేరి చదివెను. దేవుని మాటలు నెరవేర్చుటకు ఎంతో ప్రార్థనలు చేయునది.

ఇంటిలో వచ్చే ఆదాయాన్ని తమ దగ్గర ఉండే "దేవుని సంచి" లో వేసేవారట. అవసరమైనపుడు ప్రభువా! నాకు ఇంటి ఖర్చులకు ఇంతకావాలి అని అడిగి దేవుని సెలవు ప్రకారం తీసుకొనేవారు. అందువల్ల ఎన్నడు పేదరిక మును అనుభవించలేదు. పిల్లల్ని కూర్చోబెట్టుకొని ఇలా చెప్పేది - కొండలవలె కష్టములు వచ్చును. ప్రార్థించినచో మంచు కొండలవలె అవి కరిగిపోవును.

**తరువాయిభాగం 18వ పేజీలో**

# వేదముల సాక్ష్యము 6

**వి.జె. పట్నాయక్, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ (రిటైర్డ్)**

**చిరకాల ప్రార్ధనలకు జవాబు :** యేసుక్రీస్తు వేదముల ప్రకారము తన్ను తాను మహాయజ్ఞముగా అర్పించుకొని, మృతులలో నుండి లేచెను గనుక మన ప్రార్ధనలకు జవాబు ఇచ్చుటకు అధికారము కలిగియున్నాడు.

| ప్రార్ధన (సంస్కృతములో వ్రాయబడెను) | జవాబు (గ్రీకు భాషలో వ్రాయబడెను) |
|---|---|
| **1.** అసతోమ సద్గమయ అనగా అసత్యములో నుండి సత్యములోనికి నడిపించు. | **1.** "నేను మాత్రమే మార్గము, సత్యము జీవమునై యున్నాను" (యోహాను 14:6) అని యేసు చెప్పెను. |
| **2.** తమసోమ – జ్యోతిర్గమయ అనగా చీకటిలో నుండి వెలుగులోనికి నడిపించు. | **2.** "నేను లోకమునకు వెలుగును నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండును" (యోహాను 8:12) అని యేసు చెప్పెను. |
| **3.** మృత్యోర్మ – అమృతంగమయ అనగా మరణములో నుండి జీవములోనికి నడిపించు (6,7,8 బృహదారణ్యక ఉపనిషత్తు) | **3.** " నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాస ముంచువాడు నిత్యజీవము గలవాడు, వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటి యున్నాడు" (యోహాను 5:24) అని యేసు చెప్పెను. |
| **4.** పాపోహం, పాపకర్మాహం, పాపాత్మ పాపసంభవః త్రాహిమాం కృపాయా దేవా శరణాగత వత్సలా, అన్యధా శరణం నాస్తి త్వమేవా శరణంమమ అనగా నేను పాపిని, పాపపు క్రియలు చేయుచున్నాను. పాపపు ఆత్మగలవాడను పాపమందు జన్మించితిని; నీ శరణు జొచ్చినవారిని రక్షించువాడా, పాపినైన నా యెడల కృప చూపించు దేవా! నాకితర శరణు లేదు. నీవే నా శరణు (మనుస్మృతి 2 అ॥) | **4.** "తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు" అని దేవదూత చెప్పెను. (మత్తయి 1:21) "పాపులనే పిలువ వచ్చితిని" (మార్కు 2:17) "అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగ ప్రాణము నిచ్చుటకు వచ్చెను. (మత్తయి 20:28). "ఇది నా రక్తము అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న రక్తము" (మత్తయి 26:28) అని యేసు చెప్పెను. |

"ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. (హెబ్రీ 10:4)

"మేకల యొక్కయు, ఎడ్ల యొక్కయు రక్తమును – మైలపడిన వారిమీద ఆవు దూడ బూడిదె చల్లుటయు, శరీర శుద్ధి కలుగునట్లు వారిని పరిశుద్ధపరచిన యెడల, నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను నిర్దోషినిగా అప్పగించుకొనిన క్రీస్తుయొక్క రక్తము నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధిచేయును". (హెబ్రీ 9:13,14)

"(యేసు) మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించెను" (ప్రకటన 1:6) "ఆయన (యేసు) రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ కలిగియున్నది" (ఎఫెసీ. 1:7)

"ఆయన (యేసు) సిలువ రక్తము చేత సంధిచేసి... తనతో సమాధానపరచుకొనుట తండ్రి అభీష్టమాయెను" (కొలస్సీ 1:19,20) "క్రీస్తు రక్తము వలన దేవునికి సమీపస్తులమై యున్నాము" (ఎఫెసీ. 2:13)

"ఆయన (యేసు) రక్తము వలన నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము" (రోమా 5:9)

"గొఱ్ఱెపిల్ల (యేసు) రక్తమును బట్టియు, తామిచ్చిన (మనమిచ్చిన) సాక్ష్యమును బట్టియు వానిని (సాతానును) జయించియున్నారు" (జయించియున్నాము) (ప్రకటన 12:11)

"యేసు రక్తమునుబట్టి మృతులలో నుండి లేపబడియున్నాము" (లేపబడుదుము) (హెబ్రీ 13:20,21)

"యేసు రక్తము వలన అతి పరిశుద్ధ స్థలమునందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది" (హెబ్రీ 10:20)

యేసు ఇట్లనెను – "నేను మాత్రమే మార్గమును సత్యమును, జీవమునైయున్నాను" (యోహాను 14:6) "ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా! నా యొద్దకు రండి, నేను నీకు విశ్రాంతి కలుగజేతును". (మత్తయి 11:28) "నా యొద్దకు వచ్చు వానిని నేనెంత మాత్రమును బయటకు త్రోసివేయను" అని యేసు చెప్పెను. (యోహాను 6:37) మరియు ఆయన మృతులలో నుండి లేచిన తరువాత (క్రీ.శ. 96లో) శిష్యుడైన యోహానుతో ఇట్లు చెప్పెను – "భయపడకుము, నేను మొదటివాడను కడపటివాడను, జీవించువాడను. మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణము యొక్కయు, పాతాళము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి" (ప్రకటన 1:17,18 క్రీ.శ.96)

"దప్పిగొనిన వానిని రానిమ్ము, ఇచ్ఛయించు వానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము" అని యేసు మృతులలో నుండి లేచిన తరువాత చెప్పెను. (ప్రకటన 22:17)

### యేసు మృతులలో నుండి లేచెను

**1.** ప్రపంచములో యేసు సమాధి ఒక్కటే ఖాళీగానున్నది. ఆయన లేచెను. పేతురు ఇట్లనెను – "మీరు పరిశుద్ధుడును నీతిమంతుడునైన వాని నిరాకరించి... జీవాధిపతిని చంపితిరిగాని, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను. అందుకు మేము సాక్ష్యులము". (అపో.కా. 3:14,15. క్రీ.శ 33)

**2.** పౌలు ఇట్లు వ్రాసెను – " నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను. సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. ఆయన కేఫాకును తరువాత పన్నెండు గురికిని కనబడెను. అటు పిమ్మట అయిదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక సమయమందే కనబడెను.. తరువాత ఆయన యాకోబుకును, అటు తరువాత అపోస్తలు లందరికిని కనబడెను. అందరికి కడపట అకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను." (1కొరింథి 15:3-8 క్రీ.శ.59)

**3.** గిల్బర్టు వెస్టు అనునతడు యేసు మృతులలో నుండి లేచెనని నమ్మలేదు. అతడు నాస్తికుడు. ఆయన వకీలు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదివి ప్రొఫెసరుగా నుండెను. "యేసు మృతులలో నుండి లేవలేదు" అను శీర్షికతో ఒకపుస్తకము వ్రాయ మొదలుపెట్టెను. అందుకు కొన్ని పరిశోధనలు చేయుచుండగా, యేసు నిజముగ మృతులలో నుండి లేచెనని గ్రహించి, యేసుక్రీస్తు నిజముగ లేచియున్నాడని చరిత్రాత్మక ఋజువులతో ఒకపుస్తకము వ్రాసెను. దానిపేరు (అబ్జర్వేషన్ ఆఫ్ ద హిస్టరీ అండ్ ఎవిడెన్సెస్ ఆఫ్ రిజరెక్షన్ ఆఫ్ జీసస్ క్రైస్ట్)"

**4.** ఇంగ్లాండులో, ఫ్రాంక్ మోరిస్ అనునతడు "యేసు మృతులలో నుండి లేవలేదు" అని ఒక గ్రంథము వ్రాయ మొదలుపెట్టెను. అతడు నాస్తికుడు. మరియు వకీలు (న్యాయవాది). తాను పరిశోధనలు జరుపుచు వ్రాయుచుండగా, క్రీస్తు మృత్యుంజయుడై లేచెనని గ్రహించి, అంగీకరించి, "సమాధిరాయి ఎవరు దొరిలించిరి" అను గ్రంథమును రచించెను. దీనిలో మొదటి అధ్యాయము యొక్క శీర్షిక "ద బుక్ దట్ రెఫ్యూస్డ్ టు బి రిటెన్" నీవును పరిశోధించి తెలుసుకొందువా?

క్విజ్

## ఆగష్టు నెల ప్రశ్నలు 87

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచుటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**దానియేలు 1 నుండి 6వ అధ్యాయము వరకు**

1. దానియేలుకు ఇయ్యబడిన పేరు ఎవరు పెట్టారు? అది ఎవరి పేరు? దాని ప్రత్యేకత ఏమి?
2. మానవుల రాజ్యముపైన అధికారి ఎవరు?

## ఈ నెల పోషకులు :

**జూన్ 21 నుండి జూలై 21, 2012 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 3000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2500 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 2000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి | మార్కాపురం | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీమతి పులుకూరి సూర్యకాంతం | నెల్లూరు | 1000 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాదు | 500 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| కుమారి కె. ప్రసన్నభారతి | ఒంగోలు | 500 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 300 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| శ్రీ రాజకుమార్ | చెన్నై | 2000 |
| శ్రీమతి డా॥ వై.యస్. సుగుణమ్మ | పులివెందుల | 2000 |
| రెవ. డా॥ దాస్‌బాబు | హైదరాబాద్ | 1000 |
| శ్రీ సిహెచ్.జాన్సన్ | గుంటూరు | 1000 |
| శ్రీమతి రూత్ పూర్ణచంద్రరావు | గుంటూరు | 1000 |
| శ్రీమతి మల్లెల కుమారి | బాపట్ల | 1000 |
| డా॥ ఎం. ఏబేల్ | చెన్నై | 1000 |
| శ్రీమతి సిరివెల్ల శ్యామలాదేవి | కొత్తపట్నం | 1000 |
| శ్రీమతి సూర్యప్రభ సంతోష్ | గుంటూరు | 800 |
| శ్రీ ఎ. శంకర్‌రావు | విజయవాడ | 500 |
| కుమారి జ్యోతి | గుంటూరు | 500 |
| శ్రీ కటివరపు ఆనందరావు | గుంటూరు | 500 |
| శ్రీ ముక్కు బాలకృష్ణారెడ్డి | కనిగిరి | 500 |
| బ్రదర్ కె. యోహాను | తెనాలి | 300 |
| డా॥ సిహెచ్. నిరీక్షణ | ఒంగోలు | 300 |
| బ్రదర్ రాయప్ప | పెదవడ్లపూడి | 200 |
| శ్రీ అద్దంకి జయకుమార్ | నెల్లూరు | 200 |
| శ్రీ వెంకటరంగం పల్లవి | ఒంగోలు | 200 |

## జూలై నెల ప్రశ్నలకు జవాబులు:

**1. యెహె 35:10లో చెప్పబడిన రెండు దేశములు ఏవి?**

**జవాబు:** యూదా, ఎఫ్రాయీము. (యెహె 37:16)

**2. ఇశ్రాయేలీయులు లేవీయులు యెహోవాను విడిచిపోగా, విడిచిపోనివారు ఎవరు?**

**జవాబు:** సాదోకు సంతతివారైన యాజకులు (యెహె 48:11)

**3. యెహెజ్కేలు 47:13లో 12 గోత్రములు స్వాస్థ్యము పంచుకొనవలెనని దానిలో యోసేపుకు రెండు భాగములని ఉన్నది. గోత్రములు 12 (ఆది 35:23-26), అట్లయిన ఎన్ని స్వాస్థ్యములు?**

**జవాబు:** లేవీయులకు ప్రతిష్ఠిత స్థలమున్నది గానీ స్వాస్థ్యము లేదు. (యెహోషువ 13:33) గానీ యెహె 48:1లోదాను 2వ వచనములో ఆషేరు, 3లో నఫ్తాలి, 4లో మనష్షే, 5లో ఎఫ్రాయీము, 6లో రూబేను, 7లో యూదా, 23లో బెన్యామీను, 24లో షిమ్యోను, 25లో ఇశ్శాఖారు, 26లో జెబులూను, 27వ వచనములో గాదు – పై వచనాల ప్రకారం మొత్తం 12 స్వాస్థ్యములు.

### జవాబులు ప్రయత్నించినవారు :

**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేల్ (నరసరావుపేట**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు))**

**ఒంగోలు వాస్తవ్యుడై హైదారాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న 26 సంవత్సరముల వయస్సు కలిగి ఏకైక కుమారుడైన విశ్వబ్రాహ్మణుడైన, 5 అడుగులు 8 అంగుళాల ఎత్తు కలిగి ఆరోగ్యవంతుడైన యువకునికి క్రైస్తవ మతాభిమానము కలిగి దేనిలోనైనను పి.జి. చదివిన విశ్వబ్రాహ్మణ యువతి వివాహమునకు కావలెను. వివరములకు 9866 716 506 సంప్రదించ మనవి.**

# విశ్వాసము - విజయము



2007 జూన్ నెల ప్రారంభములో నెల్లూరు నుండి సామ్యేలుకు వెయ్యి రూపాయలు మనియార్డరు వచ్చింది. వారి అడ్రసు అని – అనితారాయ్, రెండవవీధి, రామలింగా పురం, నెల్లూరు అని, 'హన్నాకృప'ను పై అడ్రసులో పంపించండి అని వ్రాశారు.

సామ్యేలు ఆశ్చర్యపోయాడు. హన్నాకృప పంపించండి, చాలా బాగుంది అని కొందరు, చాలా ఆత్మీయముగా ఉంది అని మరికొందరు, ఇంకా కొందరు వారికి హన్నాకృప ఎలా అందింది, దేవుడే ఆ పత్రిక మాకు చూపించాడు అని రకరకాల ఉపోద్ఘాతాలతో ఫోన్ చేసి అడ్రసు చెబుతారు. కొందరు వారికి వారే రేపు మీకు డబ్బులు మనియార్డరు చేస్తాము. కొందరైతే ఇప్పుడే మనియార్డరు ఫారం పూర్తి చేశాము, మీరు తప్పక పత్రిక పంపండి అని వారి అడ్రసు చెబుతారు. అయితే ఇన్ని సంవత్సరాలలో ఫోన్ చేసి పత్రిక తెప్పించుకొనిన వారిలో రెండు శాతము కూడా డబ్బులు ఇప్పటికి పంపలేదు. కాని పత్రిక మాత్రము పొందుతున్నారు.

హన్నాకృప పత్రిక కాని – సామ్యేలు రచించిన గ్రంథాలు కాని సామ్యేలును పోషించడానికి రూపొందించ బడినవి కావు. సామ్యేలు పోషకుడు – ప్రభువే! పత్రికా సంపాదకుడు కాకముందు 1992 నుండి రచనలు చేస్తున్న – ప్రింటు అయిన పుస్తకాలలో సగం ఉచితంగా బయటకు వెళ్ళినా సామ్యేలు బాధపడలేదు. సామ్యేలుకు ఎక్కడినుండి ఏ పేరు మీదైనా ఎలాగ డబ్బు అందినా – హన్నాకృపలో ముద్రితమవుతుంటుంది.

2012 ఏప్రిల్ నెల 28వ తారీఖున సామ్యేలు కనిష్ట కుమార్తె వివాహము జరిగినప్పుడు హన్నాకృప పాఠకులు సామ్యేలు రచనలు చదివిన పాఠకులు మాత్రమే – వారి చేతులలోకి వివాహ ఆహ్వాన పత్రిక అందిన వెంటనే దేవుడు వారిని ప్రేరేపించిన విధముగా పదివేలు, అయిదు వేలు, మూడువేలు, రెండువేలు, ఒకవేయి హన్నాకృప రెండవ పేజీలో ముద్రితమైన సామ్యేలు ఆన్‌లైన్ అకౌంటులో డబ్బులు వేసి ఫోన్ చెయ్యడం ప్రారంభమై పెండ్లి రిసెప్షన్ 29-4-12న ముగిసేటంత వరకు సామ్యేలుకు ఫోన్ చెయ్యడం ప్రారంభించారు. ఆవిధంగా సామ్యేలుకు తన కుమార్తె జయశీలిని యొక్క వివాహము ముగిసే సమయానికి ఒక లక్షా ఎనభైఅయిదువేలు చేరినవి. ఆవిధముగా సామ్యేలుకు డబ్బులు పంపినవారి పేర్లు మాత్రమే హన్నాకృపలో ప్రచురించబడలేదు.

సామ్యేలు రక్తసంబంధికులు కాని, మంచి స్నేహితులు అనుకొనినవారుకాని ఎటువంటి స్పందన చూపలేదు. సామ్యేలు కుటుంబము, సార్వత్రికముగా హన్నాకృప పాఠకులు రచనలు చదివిన అభిమానులు, వారందరి కొరకు సామ్యేలు మరచిపోకుండా ప్రతిరోజు ప్రభువును స్తుతించి ప్రార్థిస్తుంటాడు. అయితే నెల్లూరునుండి పత్రిక పంపమని అడ్వాన్సుగా వెయ్యిరూపాయలు పంపిన అనితారాయ్‌గారి విషయంలో సామ్యేలుకు విస్మయమే కలిగిందని చెప్పాలి. వెంటనే అనితారాయ్‌గారికి సామ్యేలు – తన రచనల సెట్ ఒకటి కొరియర్‌లో పంపించాడు. రెండు రోజుల తర్వాత అనితారాయ్‌గారు ఫోన్ చేసి తోటలో పనివాడు వందపుస్తకాలు, మిగిలిన పుస్తకాలు రకానికి రెండు పంపించండి, ఎంతయితే అంత డబ్బు పంపిస్తాను అన్నారు.

"డబ్బు విషయం కాదమ్మా! అన్ని పుస్తకాలు మీకెందుకు?" అన్నాడు సామ్యేలు.

"ఇక్కడ నాకు తెలిసిన వారికి ఇవ్వాలని" అన్నారు.

అలా అయితే నేను ఈసారి నెల్లూరు వచ్చేటప్పుడు తీసుకొనివస్తాను. పోస్టేజి చాలా అవుతుంది అన్నాడు సామ్యేలు.

అలాగైతే అయితే జూన్‌నెల పదకొండవ తారీఖున మా ఇంటికి రండి, మా పెండ్లి రోజు ప్రార్థన కూటములో మీరు పాల్గొన్నట్లుగా ఉంటుంది అని ఆహ్వానించారు.

వారి పెండ్లిరోజు సాయంకాలానికి వారు కోరిన విధముగా పుస్తకాలు తీసుకొని నెల్లూరు వెళ్ళాడు సామ్యేలు. అదివారిని మొదటిసారిగా చూడడము. మీకు హన్నాకృప

ఎలా తెలిసింది? అని అడిగాడు సామ్యేలు.

పాస్టరు విల్సన్‌గారి ఇంటికి ఇందిరమ్మను చూడడానికి వెళ్ళాను. హన్నాకృపను చూసి ఒకటి తీసుకొని వచ్చాను అన్నారు. ఒంగోలు ఇందిరక్క ఇల్లు, మా ఇల్లు ఎదురెదురుగా ఉండేవి. ఇందిరక్క చిన్నప్పటి నుండి మాకు ఎన్నో విషయాలలో సహాయము చేసింది. ఇప్పుడు వారికి తెలియకుండానే మిమ్ములను హన్నాకృపకు పరిచయము చేసింది అన్నాడు సామ్యేలు.

అరుణ్ రాయ్‌గారితో పరిచయమైనప్పుడు ఆయన చాలా సింపుల్‌గా ఉన్నారు. ఇంజనీరుగా ఏమాత్రం ఫోజు పెట్టకపోగా ఎంతోకాలంగా స్నేహితులమైనట్లుగా మాట్లాడారు. ఆ దంపతులు అప్పటినుండి అరుణ్, అనితారాయ్‌గార్లు మంచి స్నేహితులుగా మారారు. సామ్యేలు ఎప్పుడు నెల్లూరు వెళ్ళినా అరుణ, అనితా డౌనీహాలులో కుటుంబసమేతంగా ఏదో కార్యక్రమములో రాత్రింబవళ్ళు ఉంటుండేవారు. వారి కుమార్తె మంచి సువార్తగాయకురాలు. తర్వాత కాలములో అలా ఒక సంవత్సరం గడిచిపోయింది. వారు సామ్యేలు దగ్గర తీసుకొనిన పుస్తకాలకు పదంతలుగా చందా ఇస్తుండేవారు. వారి కుమార్తె వివాహము జరిగిన తర్వాత వారు వేరే ఇల్లు మారిన తర్వాత వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు ఆగిపోయాయి. సామ్యేలు ఒకటి రెండుసార్లు నెల్లూరులో తెలిసినవారిని వాకబు చేస్తే అరుణ్ జబ్బుతో ఉన్నాడని తర్వాత చనిపోయారని తెలిసింది.

2012 మే నెలలో అనితారాయ్‌గారి కోడలు ఫోన్ చేసి జూన్ నెల 23వ తారీఖున అరుణ్‌రాయ్‌గారి మొదటి జ్ఞాపకార్థ స్తుతికూడిక జరుగుతుంది. కాబట్టి ఆ సందర్భంగా ఓ పుస్తకము రిలీజ్ చెయ్యాలనుకుంటున్నాము. మీరు అరుణ్‌రాయ్‌గారి గురించి వ్రాయండి అని అడిగారు. పది రోజులలో వారికి పంపించాడు. జూన్ నెల 23న నెల్లూరులో స్తుతి జ్ఞాపకార్థ కూడిక నిశ్చయమైనది. జూన్ 21న మధ్యాహ్నం సామ్యేలుకు ఫోన్ వచ్చింది. 'దాస్‌బాబుగారు!' అని చెప్పారు. ఇంతకుముందు బాబుగారనే వారితో ఎవరితోనూ పరిచయము లేదు. ఎవరై ఉంటారు? ఆలోచనలో ఉన్నాను.

2005 నుండి హైదరాబాద్‌లో పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శ్రీ యడవల్లి ప్రసాద్‌రావుగారితో పరిచయము ఆత్మీయ అనుభూతిగా మారింది. హన్నాకృప పత్రికలో సెయింట్ థెరిస్సా – ఆత్మీయ జీవితమును గురించి పరిశోధన చేసి ప్రతినెల ఓ వ్యాసం వ్రాయనారంభించారు. వారు చాలాసార్లు – దాస్‌బాబుగారు ఓ మహామేధావుడని, సహృదయుడనే విషయం సామ్యేలుతో సంభాషిస్తుండేవారు.

కారణం చాలాకాలంక్రితం అంటే సుమారు ఇరవై సంవత్సరాల క్రితం దాస్‌బాబుగారు సెయింట్ థెరిస్సాగారిని కలిసి ఆమె జీవితచరిత్ర వ్రాయలనుకొన్నారు. అందుకు ఆమె పెట్టిన నిబంధన ప్రకారం ఆమెతో ఆమె రోగులందరి పరిచర్యకు అవసరమైనవి ఆమె తనతో తీసుకొని వెళ్ళే సామాగ్రి (దాస్‌బాబుగారి మాటలలో మూటలు) దాసుబాబు గారే మోసుకుంటూ తిరిగి సెయింట్ థెరిస్సాగారి వెంబడి తిరిగి ఆమె జీవితం వ్రాశారు. వారు వ్రాసిన ఆ పుస్తకం దాదాపు 52 వేల కాపీలు ప్రజల చేతిలోకి వచ్చాయి. అంతేకాక వారు ఇప్పటికి 110 గ్రంధాలు వ్రాశారు. ఇంకా నాలుగు గ్రంధాలు అచ్చులో ఉన్నాయి. గతంలో వారు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికకు ఎడిటర్‌గాను, ఆంధ్రజ్యోతి పత్రికలో శ్రీ నందూరి రామ్‌మోహన్, శ్రీమతి పురాణం సీత – శ్రీ కృష్ణమూర్తి గారలు ఉన్నప్పుడు నవలా విభాగంలో పనిచేశారు.

సువార్తివాణి పత్రిక ప్రొడ్యూసర్‌గాను, క్రిస్టియన్ లిటరేచర్ సొసైటి ఇంగ్లీషు – తెలుగు విభాగంలో పనిచేశారు. జపాన్ దేశములో మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో మాస్టర్ ఇన్ జర్నలిజంలోను, ఇంగ్లాండులో ఉద్యోగం చేసి అమెరికా, జనీవా వెళ్ళి చర్చి ఆఫ్ సౌత్ ఇండియాలో డైరెక్టరుగా ఉండి సింగపూర్ క్రిస్టియన్ కాన్‌ఫరెన్సు ఆఫ్ ఏషియా సెక్రెటరీగా ఉండి, ఇండియాకు కమ్యూనికేషన్సు డైరెక్టరుగా ఇంగ్లాండుకు విజిటింగ్ లెక్చరర్‌గా (క్రిస్టియన్) ప్రొఫెసర్‌గా డైరెక్టర్ ఆఫ్ క్రిస్టియన్ కమ్యూనికేషన్‌గా పనిచేసారు. బెస్ట్ రైటర్ ఆఫ్ ది స్టేట్‌గా మన ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్‌గారి చేతులమీదుగా సిల్వర్ ప్లేట్ గ్రహించారు. ప్రస్తుతము వీరు పది తెలుగు ఆధ్యాత్మిక

పత్రికలకు, నాలుగు ఇంగ్లీషు పత్రికలకు వ్యాసములు వ్రాస్తున్నారు.

అటువంటి దాసుబాబుగారు సామ్యేలుకు ఫోన్ చేసి '23వ తారీఖున హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణములో జరుగనున్న క్రిష్టియన్ రైటర్స్ కాన్ఫరెన్సుకు మిమ్ములను ఆహ్వానిస్తున్నాను. తప్పకరండి!' అన్నారు.

'సార్! నేను ఆ తారీఖున నా స్నేహితుడు - స్వర్గీయ అరణ్‌రాయ్‌గారి ప్రథమవర్ధంతి కూటములో పాల్గొనవలసినదని రెండు నెలల క్రితమే నిర్ణయమైనది. ఆ సందర్భముగా విడుదల కాబోయే సావనీర్‌లో నేను వ్రాసిన ఆర్టికల్ కూడా ఉంది' అన్నాడు సామ్యేలు.

నేను మిమ్మును ఆలస్యంగా ఆహ్వానిస్తున్న మాట నిజమే! కాని పరిస్థితులు అలా వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో వున్న క్రైస్తవ రచయితలలో యాభయిమందిని మాత్రమే ఎన్నుకొని ఆహ్వానించాము. మీరు తప్పక రావాలి' అని పదే పదే చెప్పారు. అందువల్ల నెల్లూరులోని శ్రీమతి అనితారాయ్ గారికి ఫోన్‌చేసి జరిగిన సంగతి వివరించి 'ఈసారికి నన్ను క్షమించండి, నేను తప్పక నెల్లూరు వస్తాను' అని వారిదగ్గర అనుమతిపొంది 22వ తేది సాయంకాలం బయలుదేరి హైదరాబాద్‌లోని శ్రీ యడవల్లి ప్రసాద్‌రావుగారి ఇంటికి వెళ్ళాడు.

ప్రసాద్‌రావుగారు వారి కారులో సామ్యేలును తీసుకొనివెళ్ళి కాన్ఫరెన్సు వద్ద సామ్యేలుతో కొంచెం సమయం గడిపి ఆఫీసుకు వెళ్ళిపోయారు. ఉదయం పదిగంటలకు ప్రారంభమైన సభ మధ్యాహ్నం రెండు గంటల వరకు సాగింది. మధ్యాహ్నం భోజనమునకు అరగంట సమయము తరువాత మరలా ప్రారంభమై రాత్రి పదిగంటల వరకు కొనసాగింది. సభలో మాట్లాడిన ప్రతి వక్త నోటి నుండి వెలువడిన ప్రతి అక్షరము సామ్యేలు మెదడును చాలా లోతులో ఆలోచింపజేసింది. ఆ సభ ప్రారంభంచక ముందు అక్కడ వేచివున్న స్వర్ణదీపిక శ్రీ బెల్లంకొండ శివాజీరాజుగారు, డాక్టర్ బాబు దేవిడ్ లివింగ్‌స్టన్‌గారితో పాటుగా - కవి జాతశ్రీ గారితో పరిచయభాగ్యము కలిగినది.

తరువాత వారములో శ్రీమతి ఝాన్సీ కె.వి. కుమారిగారు రేడియో‌శ్రోతలకు 'స్రవంతి' కార్యక్రమములో జాతశ్రీగారితో పరిచయము కల్పించారు. ఆల్‌ఇండియా రేడియోలో 'స్రవంతి' కార్యక్రమమును నిర్వహిస్తున్న శ్రీమతి ఝాన్సీ కె.వి.కుమారిగారు గడచిన నవంబరు నెల మొదటి తారీఖున ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవమున 'స్రవంతి'లో రచయిత కొడవటికంటిగారిని శ్రోతలకు పరిచయము చేశారు. అప్పటినుండి వారితో పరిచయము ప్రారంభమైనది. ఝాన్సీగారి ప్రమేయముతో సభలో ఆఖరి వక్తగా సామ్యేలు కొన్ని నిమిషాలు మాట్లాడే అవకాశము కలిగినది.

ఆరాధన టి.వి. వారు ఆహ్వానితులకు అందించిన బహుమానములతో సభ ముగించబడినది.

## 12వ పేజి తరువాయిభాగం

ఒక పర్యాయం పెద్దమ్మాయి - అమ్మా! ఫలాన మాస్టరుగారి అమ్మాయి ప్రవర్తన బాగాలేదు, అని అనగా అందుకు సంతోషమ్మగారు - అలా అనకూడదు. ఎందరో దేవుని బిడ్డలు నీకొరకు ప్రార్థన చేయుచున్నందున నీవు పవిత్రంగా ఉన్నావు. అనేకులు పరిశుద్ధులు నీకొరకు ప్రార్థించుచున్నారు. అందువలన నీవు కాపాడబడుచున్నావని గుర్తుంచుకో అని హెచ్చరించి క్రమపరచినది. సంతానము ఐదుగురు ఆడపిల్లలే అయినా వారందర్నీ చర్చిలో ఏర్పాట్లకు, పాడుటకు, అవసరమైనపుడు బోధించుటకు సిద్ధపరిచేది. అందరిచేత ఏకాంత ప్రార్థనలు చేయించేది. ఇంటికివచ్చే ఆదాయమంతా సంతోషమ్మగారు తీసుకొని ప్రార్థించి, వాడేది. ఇంట్లో ఏమివున్నదో, ఏమి అయిపోయిందో - ఇవి ఏవీ మోషేగారికి తెలిసేవికావు. దేవునిమీద ఆనుకొని కాపురమును జరుపుతూ వచ్చేది. జ్ఞానవంతురాలు తన ఇల్లుకట్టును అనునట్లుగ దైవజ్ఞానముతో కుటుంబమును కట్టినది. తన ఇంటిలోని ఖర్చులు చూచుకుంటూనే తోటి వారి ఇండ్లలో వారు భోజనం చేయలేదని తెలిస్తే తుదకు పెనిమిటికి తెలియకుండానే కొన్నిసార్లు ఆహారమిచ్చి పోషిస్తుండేది.

# పరలోకము - నరకము

**- ఒంగోలు కబాడిపాలెంలోని జాలాది అన్నమ్మ జోసఫ్‌గారిచే పంపబడినది.**

**వేయిలో ఒక్కరే :** 1987లో రెవ.పార్క్ - హై బి.పి. జబ్బుతో చనిపోయారు. కానీ ప్రభువు కృపవలన ఆయన జీవితం మరొక ఇరవై సంవత్సరాలు పొడిగించబడింది. అయితే నాలుగు సంవత్సరాల వరకు ఆయన మాట్లాడలేక పోయారు. ఆయన మరల (జీవములోనికి) ప్రాణములోనికి వచ్చినపుడు ఆయనకు సరిగ్గా యాభై సంవత్సరాలు. ఆయన మరణప్రాయములో ప్రభువు ఆయనకు పరలోకమును నరకమును చూపించినారు.

నేను, మీరు తెలుసుకోవాలని కోరేది ఏమిటంటే – మీరు గర్వముతో, అహంకారముతో ఉంటే మీమీదికి శాపమును తెచ్చుకుంటారు.

నేను ఐదువేలమందిని నడిపించే ఒక సంఘ నాయకుడినే అయినా దేవునిచేత కొట్టివేయబడ్డాను. కానీ ఇప్పుడు నేను దైవభయము కలిగి ముందుకు సాగుతున్నాను. యాకోబు 4:6

150 మిలియన్ డాలర్ల ఆస్థిని కలిగియుండి ఖరీదైన అయిదు కార్లు కలిగియుంటిని. కానీ నా మరణ అనుభవము తర్వాత అన్నిటిని ఇచ్చివేశాను. రక్షణ వీటివలన కాదు గానీ విశ్వాసము వలన మాత్రమే!

పెద్దలైనవారికి, ఇంకా సంఘములో ఘనులైన వారికి నేను కన్నీటితో చెప్పేదేమంటే దయచేసి మీ సంఘ కాపరిని ప్రేమతో చూడండి, సేవించండి!

1987 డిసెంబర్ 19వ తారీఖున భోజనం ముగించి విశ్రాంతి తీసుకొనే సమయంలో భరించలేని నొప్పితో చనిపోయే పరిస్థితిలోనికి వచ్చాను. తర్వాత స్పృహ కోల్పోయాను. నాలుగు నెలల తర్వాత గానీ నేను స్పృహలోకి రాలేదు. డాక్టర్స్ తప్పక చనిపోతానని చెప్పారు. తర్వాత చనిపోయాను.

నేను చనిపోయిన సమయంలో ఇద్దరు వ్యక్తులు నా గదిలోనికి వచ్చారు. గోడలోనుండి ఈ ఇద్దరు వ్యక్తులు రాగానే నేను అరిచాను. ఎవరు మీరు? నా ఇల్లు పగిలి పోతుంది. గోడలు బ్రద్ధలవుతాయి అని అరిచాను. వారిలో ఒకరు – మేము దేవదూతలం! పరలోకము నుండి దేవుని రాజ్యమునుండి వచ్చాము అన్నారు. దేవదూతల యొద్దనుండి వెలుగు ప్రకాశించింది.

కుడివైపున దూత నాతో "యేసుప్రభువు భూమి మీదికి నన్ను వెళ్ళి నిన్ను పరలోకమునకు తీసుకురమ్మని ఆజ్ఞ ఇచ్చారు. నీవు చనిపోయినావు. నీకుటుంబము ఎంతో దుఃఖముతో నీ గురించి ఉన్నారు. కనుక ప్రభువు – నీ ఆయుష్షును కొంచెము పెంచాలనే ఉద్ధేశ్యంతో ఉన్నారు. కానీ ఇప్పుడైతే నీకు పరలోకమును, నరకమును చూపించాలని ఉద్ధేశించారు. భూమిమీద ప్రజలకు నీవు సాక్ష్యము చెప్పాలి. పరలోక అనుభవమును గురించి, నరకమును గురించి కూడా! నీ సాక్ష్యము ద్వారా నరకమునకు వెళ్ళువారి సంఖ్య తగ్గి, పరలోకమునకు వెళ్ళు వారి సంఖ్య అధికం కావాలి. ఇదే నీ సేవ! ప్రభువు త్వరపడమని చెప్పారు. కనుక, నీవు ఆలస్యము చేస్తే నరకమును, పరలోకమును చూడలేవు' అన్నాడు.

తర్వాత నా ఎడమవైపున దూత 'నీవు పుట్టినప్పటి నుండి మరణించేవరకు నీతో వున్న దూతను నేనే' అన్నాడు. ఆ దూత నన్ను కాపాడే దూతగా నేను గుర్తించాను. కాబట్టి 'ఇప్పుడే రాను, నేను పాస్టర్‌ను. ఈ స్థితిలో నేను ప్రభువును కలుసుకోలేను. నేను ప్రభువు యొద్దనుండి మెప్పును పొందలేను. నేను గర్విష్టివాడను, నేను శాపగ్రస్తమైన స్థితిలో ఉన్నాను. నన్ను స్వస్థపరచమని ప్రభువుతో చెప్పండి. మరలా మీరు నా యొద్దకు రండి' అంటూ ఉండగానే ఆ దూతలు నా మాటలు లక్ష్యపెట్టకుండా నా వస్త్రములను మార్చివేసి తెల్లని అంగీని నాకు ధరింపజేశారు.

నా చేతులను పట్టుకొని బలవంతంగా నన్ను పరలోకమువైపుకు తీసుకొని వెళ్తున్నారు. పైకి ఎగిరి వెళుతూ క్రిందికి చూస్తే భూమి చాలా చిన్నదిగా అనిపించింది. ఒక గొప్ప బంగారపు వీధిలోనికి బహుగా వెలుగుతూ ఉండే,

మిరిమిట్లు గొలిపే గొప్ప వెలుగులోనికి నన్ను తీసుకొని వెళ్తున్నారు. 'ఈ కాంతి ఎక్కడనుండి?' అని నేను అడిగాను. 'ఆ కాంతి పరలోకము నుండి' అని వారు చెప్పారు.

నా ప్రక్కనే గొప్ప సమూహముగా తెల్లని అంగీలలో ఎగురుతూ వెళ్తున్న వారిని నేను చూచాను. 'ఎవరు వారు?' అని నేను అడిగినపుడు 'ప్రభువును భూలోకములో నమ్మకముగా సేవించినవారు' అని, 'వారు భూలోకములో మరణించి పరలోమునకు ఎగిరివస్తున్నార'ని చెప్పారు.

వేరొక దూత నాతో 'పరలోకంలో పన్నెండు గుమ్మములు ఉన్నాయి. ఏదో ఒక గుమ్మములో నుండి ప్రవేశించవచ్చు' అని చెప్పాడు.

అయితే మాకొరకు తలుపు తెరువబడలేదు. 'ఎందువలన?' అని దూతను అడిగినపుడు 'నీవు స్తుతిపాట పాడుటలేదు కనుకనే!' అని చెప్పాడు. కీర్తన 100:4

'దూతలారా! నాకు స్తుతిరాదు. ఎందుకంటే నేను ప్రస్తుతం అనారోగ్యముతో ఉన్నాను' అన్నాను. 'నీవు చెప్పినది సరియే! నీవు గర్వముతో ఉన్నవాడవు. అయినా సరే పాడుటకు ప్రయత్నించు' అంటూ దూతలు స్తుతిపాటలు పాడుతుండగా నేను కూడా స్తుతిపాటలు పాడాను. అప్పుడు ద్వారము తెరుచుకోగా మేము లోపలికి వెళ్ళాము.

పరలోకము బహు సౌందర్యముగా ఉన్నది. నా మామూలు మాటలతో నేను వివరించలేను. 'ప్రభువా! నీకు వందనాలు! నేను గర్విష్టిని అయినా సరే, అనారోగ్యము అనే శాపముతో ఉన్నా సరే, నన్ను పరలోకమునకు నడిపించినావు' అని కృతజ్ఞతలు తెలిపాను.

ఆ తర్వాత నేను ప్రభువు స్వరమును విన్నాను. 'నా ప్రియమైన పాస్టర్ పార్క్ యాంగ్‌యు! నేను నిన్ను ఆహ్వానిస్తున్నాను. నీవు చాలా పెద్ద ప్రయాణము చేసి ఇక్కడకు వచ్చావు' అన్నాడు.

ప్రభువు స్వరము బహు ఇంపైనదిగా ఎంతో ప్రేమతో మృదువుగా ఉన్నది.

నేను ఏడ్చుతూ 'ప్రభువా!' అంటుండగానే దూతలు నాతో 'నీవు పాస్టర్‌వి కదా! ఇరవై సంవత్సరాలు సేవ చేసినావు కదా! పరలోకములో కన్నీళ్ళు ఉండవు అని నీకు తెలియదా? దయచేసి ఆపు' అన్నారు. (ప్రకటన 21:4)

తర్వాత ప్రభువు నన్ను ఐదు ప్రశ్నలు వేసినారు.

1. బైబిల్‌ను ప్రతిదినం ఎంతసేపు చదువుతావు?
2. కానుకలు నీవు ఎంత ఇస్తావు?
3. ప్రజలకు ఎన్నిమార్లు వాక్యమును ప్రకటించినావు?
4. దశమభాగము సక్రమముగా ఇస్తున్నావా?
5. ప్రార్ధనలో దినమునకు ఎంత సమయము గడుపుతావు?

ఐదవ ప్రశ్నకు నేను జవాబు చెప్పలేకపోయాను. ప్రభువు నన్ను గద్దించారు. 'నీవు పెద్ద చర్చికి పాస్టరుగా ఉండి ప్రార్ధన విషయములో చాలా సోమరిగా ఉన్నావు. అలాంటి వాటికి నా యొద్ద క్షమాపణలేదు. దూతలు నీకు పరలోకమును నరకమును చూపెడతారు. అంతయూ తిరిగి నీవు భూలోకములో సాక్ష్యము చెప్పాలి' అన్నారు. అయితే ప్రభువు స్వరూప ప్రత్యక్షతను నేను చూడలేకపోయాను.

దూతలు మూడు వివిధ స్థలాలలోనికి (పరలోకపు) తీసుకొనివెళ్ళారు.

మొదటిస్థానంలో చిన్నపిల్లల కన్పించారు. రెండవ స్థానంలో పెద్దవారు కన్పించారు. మూడవ స్థానంలో పరలోకములోనే ఉన్నారు కానీ...

చిన్నపిల్లలు అయితే చాలా చిన్నవారుగా ఉన్నారు. ప్రతి చిన్నబిడ్డకు ఒక చిన్న దేవదూత తోడుగా ఉన్నాడు. అలానే పరలోకంలో పెద్దలకు ఎవరి గృహాలు వారికి ఉన్నాయి. కొందరు పెద్దవారికి గృహాలు లేవు. చిన్నపిల్లలకు గృహాలు లేవు.

దూత నాతో ఈలాగున అన్నది – 'భూమిమీద ఏలాగున గృహాలు కట్టడానికి పదార్ధాలు అవసరమో అలానే పరలోకములో గృహాలు నిర్మించబడడానికి కూడా పదార్ధాలు అవసరము. ప్రభువును స్తుతిస్తూ ఆరాధిస్తూ ఉంటే, అలానే తోటివారికి ఆత్మరీతిగా సహాయపడుతూ ఉంటే ఆ పదార్ధములతో దూతలు ఇక్కడ గృహాలు నిర్మిస్తారు.

చిన్నబిడ్డలు అలాంటివి చేయలేరు. కనుక వారికి ప్రత్యేకమైన గృహములు ఉండవు' అన్నాడు. కాబట్టి నేను దూతతో 'ఏమిచేస్తే మంచిగా నాకొరకు గృహం కట్టబడుతుందో తెలియచేయమ'ని అడిగాను.

ఏడు ముఖ్య విషయాలు దూతలు తెల్పినారు.

1. దేవునికి స్తుతి, ఆరాధన
2. బైబిల్‌ను పఠించే సమయము
3. ప్రార్ధనా సమయము
4. ప్రజలకు వాక్యమును అందించుట
5. ప్రత్యేకమైన కృతజ్ఞత అర్పణలు
6. దశమభాగము కానుకలు
7. మందిరములో ఏ రీతిగానైనా సరే నీవు చేసే సేవ.

'వీటిలో ఏది కొదువ అయినా సరే గృహము నిర్మించడము కష్టమవుతుంది. పరలోకములో అనేకులు గృహములు లేకుండా ఉన్నారు. వారిలో పాస్టర్స్, పెద్దలు, సేవలో సహాయకులు ఉన్నారు. చిన్నపిల్లలు అయితే ఎంతో సువాసననిచ్చే అందమైన పూలతోటల మధ్య విహరిస్తూ ఉన్నారు. అలానే ముత్యములు, రత్నములు, మణులతో నిర్మింపబడిన గృహములుకలవారు ఇరవై ముప్పై సంవత్స రాల యవ్వనస్తులు ఉన్నారు. అచ్చట అనారోగ్యముగలవారు లేరు.

నాకు తెలిసినవ్యక్తి అరవై సంవత్సరాల వయస్సులో చనిపోయిన ఓయిమ్‌యుంగ్. అక్కడ చాలా పొడవుగా, చాలా అందముగా ఉన్నాడు. అతను భూలోకములో ఉన్నపుడు చాలా పొట్టివాడు. అనారోగ్యముతో ఉన్నాడు.

పరలోకము చాలా చాలా సుందరమైనది. ప్రియమైన వారలారా! దయచేసి నేను చెప్పేది నమ్మండి.

యేసుక్రీస్తు అనే పునాది మీద సేవ కట్టకుండా నష్టపోయినవారు ఎంతో సిగ్గుకరమైన పరిస్థితిలో ఉన్నారు. నేను ఈ స్థలానికి, ఈ గ్రామమునకు బంగారు రధములో గొప్ప వేగముతో వచ్చాను.

వేరొక స్థలములో పొలముల వలె ఉండి గృహాలు లేని స్థితిని చూచాను. కోడిపిల్లల షెడ్డుల వలె ఉండి పెద్ద పెద్ద కొట్లుగా ఉండి, ఎంతో దూరము వరకు పెద్దవిగా ఉన్న గ్రామముల వలె ఉన్న స్థలములను చూశాను. వాటిలో సేవను నష్టపరచుకొని తాము మట్టుకు మాత్రమే రక్షింప బడినవారు, ఎంతో మురికిగా ఉన్న ఆ స్థలములలో ఉన్నారు.

**(సశేషం)**

## 3 వ పేజి తరువాయి భాగం

నీ పెన్షన్ ఎంత? అన్నాను. చెప్పాడు. అంతేనా? అన్నాను. దశమభాగము తీసి చెబుతున్నాను అన్నాడు. దశమ భాగమును నా ఆదాయములో కలపను అన్నాడు. నేను ఓ పల్లెటూరికి వెళ్ళాను. ఆ సువార్తికుని ఇల్లు చాలాబాగుంది. దానికి ఆనుకొని ఉన్న మందిరము చూస్తే చాలా విచారము వేసింది. దానిని మందిరము అనడానికి వీలులేదు. ఇక ఆ పాస్టరు దేవుని మందిరము విషయం తన సంఘానికి ఏమి చెబుతాడు? ఆ పాస్టరు పిల్లలను చదివించుకోవడానికి వేరొకరిని అర్థించవలసి వచ్చింది. తన పిల్లలను పోషించడానికి దేవునికి శక్తిలేదా? హగ్గయి ఇలా అన్నాడు – ఈ మందిరము పాడై యుండగా మీరు సరంబీ వేసిన ఇండ్లలో నివశించుటకు ఇది సమయమా? కాబట్టి సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా – మీ ప్రవర్తనను గూర్చి ఆలోచించుకొనుడి. మీరు విస్తారముగా విత్తినను మీకు కొంచెమే పండెను. మీరు భోజనము చేయుచున్నను ఆకలి తీరకయున్నది. పానము చేయుచునున్నను దాహము తీరకయున్నది. బట్టలు కప్పుకొనుచున్నను చలి ఆగకున్నది. పనివారు కష్టము చేసి జీతము సంపాదించుకొనినను జీతము చినిగిపోయిన సంచిలో వేసినట్లుగా ఉన్నది.

నా మందిరము పాడైయుండగా మీరందరు మీ మీ ఇండ్లు కట్టుకొనుటకు త్వరపడుట చేతనేకదా?

మలాకిలో – పదియవభాగమును ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి. పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసుకొనిరండి. దాని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాల నంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. ఇశ్రాయేలుకు ఆధారమైనవాడు నరుడుకాడు. ఆయన అబద్ధమాడడు, పశ్చాత్తాప పడడు. 1సమూ. 15:29 దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాడు. పశ్చాత్తాప పడుటకు ఆయన నరపుత్రుడు కాడు. ఆయన చెప్పి – చేయకుండునా? ఆయన మాట ఇచ్చి స్థాపింపకుండునా? సంఖ్యా 23:19

# అపరాధియైనవారు ఎవరూ లేరు

13

**– లియో టాల్‌స్టాయ్**

మాస్కో నగరంలో ఓ బ్యాంక్‌లో పనిచేస్తున్న – వోల్గిన్ – బ్రహ్మచారి. అతనికి నెలకు యాభైవేల రూపాయలు జీతము. అతని వయస్సు యాభై సంవత్సరాలు.

ఇరవై అయిదు వందల ఎకరాల మాగాణి పొలం కలిగిన ఓ భూస్వామి ఇంటిలో డబ్బు చెల్లించే అతిథిగా ఉంటున్నాడు.

సాయంకాలము బ్యాంక్ నుండి ఇంటికి వచ్చిన వోల్గిన్ తన వలెనే ధనవంతులై – ఈ ఇంటిలో డబ్బు చెల్లించే అతిథులతో కలిసి రెండు మూడు రకాల పేకాట ఆడి అలసిపోయి తన గదిలోనికి వచ్చాడు. రాగానే చేతికి ఉన్న బంగారు గొలుసు, జోబి గడియారము, వెండి సిగిరెట్ పెట్టె, పాకెట్ నోట్‌బుక్, పెద్ద మనీపర్సు, గడ్డం దువ్వుకోవ డానికి ఒక బ్రష్, తల దువ్వుకోవడానికి దువ్వెన, ప్యాంట్ జేబులో నుండి తీసి అల్మరాలో పెట్టాడు. పెద్ద కోటు వంకీకి తగిలించి, నైటు గౌను వేసుకొని తీరికగా మంచం మీద పండుకొని ఈ పగలంతా జరిగిన సంగతులు ఆలోచించ సాగాడు. సిగిరెట్టు పూర్తయిన తరువాత దానిని యాష్‌ట్రేలో పడేసి చేతిప్రక్కన ఉన్న స్విచ్‌తో లైటు ఆర్పి అటు తిరిగి నిద్రపోయాడు. అప్పుడు రాత్రి ఒంటిగంట అయింది. ఆ రోజు ఎక్కువగా అలసిపోయినందున మంచి నిద్రపట్టింది.

ఉదయం మెళకువ రాగానే స్లిప్పర్సు వేసుకొని బాత్‌రూంలోకి వెళ్ళివచ్చి కాలింగ్‌బెల్ వత్తాడు. అతను ఓ ఇంటికి యజమాని. ఆరుగురు మనుమలు కలిగి గత ముప్పై సంవత్సరాలుగా ఈ ఇంటిలో వంటవానిగా పనిచేస్తున్న వృద్ధుడైన స్తెఫన్. ఆ బెల్ శబ్దానికి రాత్రి వోల్గిన్ విప్పిన బూట్లను పాలిష్ చేసినవి తీసుకొని గదిలోపెట్టి చక్కగా ఇస్త్రీ చేసిన కోటు ప్యాంట్ తెచ్చాడు. వోల్గిన్ ఆ వంటవానికి థ్యాంక్స్ అని చెప్పి బయట వాతావరణం ఎలావుందో అని గోడ గడియారం వైపు చూచి చాలా సమయమున్నది అన్నాడు. స్నానాలగదిలో వేడినీరు సిద్ధముగా ఉన్నది. బ్రష్‌తో పండ్లుతోముకుంటూ బాత్‌రూంలో అద్దం ముందు నిలుచుని బేటరీతో నడిచే మిషన్‌తో గడ్డం ప్రక్కల గీచుకొని స్నానము చేసి వచ్చేటప్పటికి స్తెఫను డ్రస్సింగ్ టేబుల్‌ను శుభ్రంగా ఉంచాడు. ఆ డ్రస్సింగ్ టేబుల్ వద్ద అరగంట అన్నిపనులు ముగించి గడ్డం మధ్యగా చీల్చి దువ్వాడు. స్ప్రే శరీరమంతా చిమ్మాడు. బూట్లు వేసుకొని సిద్ధపడి అద్దంముందు నిలుచుని అన్నీ చక్కగా అమరినవి అనుకొంటూ గదిలోనుండి బయటకు వచ్చాడు. అక్కడవున్న రింగ్ కుర్చీలో కూర్చుని సిగిరెట్టు ముట్టించి ఈ రోజు వాకింగ్‌కి ఎటువెళ్ళాలి? అని ఆలోచించాడు. వంగిపోయిన నడుముతో స్తెఫను తన గదిని శుభ్రము చేయడం చూసి – టిఫిన్ చెయ్యడానికి డైనింగ్ రూం వైపుగా వెళ్ళాడు.

ఆ బంగళాలో నివశించే ఎనిమిదిమందికి వంట చేసి వడ్డించడానికి పదిమంది పనివారు ఉన్నారు. వీరంతా ఉదయాన్నే తెల్లవారకముందే వచ్చి వంట ప్రారంభిస్తారు. పెద్దగది మధ్యలో చాలా ఖరీదైన బల్లమీద తెల్లని గుడ్డపరచి బల్లచుట్టూరా వేయబడిన పది కుర్చీలకు ఎదురుగా చక్కని అల్లికగల వాష్‌పేపర్లు పరిచివున్నాయి. అవి చూడడానికి వెండితో చేయబడినవిగా కనిపిస్తాయి. కాఫీ ఒక పొడవైన నగిషి పాత్రలో ఉన్నది. వేడిపాలు చిన్నపాత్రలో ఉన్నవి. రొట్టె ప్రక్కనే వెన్న, జామ్ సీసాలు ఉన్నాయి. ఒక పాత్రలో రకరకాల క్రీమ్ బిస్కెట్లు ఉన్నవి. ఇంటి యజమాని రెండవ కుమారుడు మాత్రమే ఒక కుర్చీలో కూర్చుని ఉన్నాడు. అతని ప్రైవేటు మాస్టారు కూడా ఉన్నాడు. వోల్గిన్ టిఫిన్ పూర్తిచేసి, కాఫీ త్రాగుతూ ప్రైవేటు మాస్టారుతోను, ఇంటి సెక్రెటరీతోను కొంచెంసేపు మాట్లాడాడు.

ఇంటి యజమాని పెద్దకుమారుడు త్రీదోర్ – రాత్రి భోజనము చేసేటప్పుడు తన తండ్రితో అనవసరంగా తగాదా పెట్టుకున్నాడు. యూనివర్సిటీలో చదువుతూ రెండవ సంవత్సరం చదువకుండా ఇంటికివచ్చి హోమ్‌గార్డుగా చేరాడు. ఆరునెలలకి అది మానేసి ఇంటివద్దనే ఊరకనే కూర్చుని అందరిమీద తప్పులుపెడుతూ ఎప్పుడూ చిర్రుబుర్రు లాడుతుంటాడు. అతని భార్య అతను ఇంకా నిద్రపోతూనే ఉన్నారు. త్రీదోర్ భార్యకు ఒక వితంతు చెల్లెలు ఉన్నది. ఆమెకూడా ఈ ఇంటిలోనే నివశిస్తున్నది.

టిఫిన్ అయిన తర్వాత వోల్గిన్ స్టాండుకు తగిలించిన రెండువేల రూపాయలు పెట్టి – కొన్న టోపీని తలమీద పెట్టుకొని, దంతము పొదిగిన చేతికర్రను తీసుకొని బయటకు వచ్చాడు. వరండాలో ఉన్న కుర్చీలో కూర్చుని దినపత్రిక తీసి చదవడం ప్రారంభించాడు. హెడ్డింగులు

మాత్రం – దోపిడీలు, అత్యాచారాలు చదివి రాజకీయ నాయకుల కదలికలకు సంబంధించిన వార్తలు చదివి విసుకుగా పత్రికను ప్రక్కన పెట్టి లేచాడు. ఎదురుగా ఉన్న పూలతోటలో అయిదు రంగులలో పూలచెట్లు ఉన్నాయి. వాటి దగ్గర తోటమాలి ఏదో పనిచేస్తున్నాడు. అల్లంత దూరంలో ఓ పనికత్తె నేలలో నుండి ఉర్లగడ్డలను త్రవ్వి తీస్తున్నది. చాలా ఖరీదైన బుట్టలో త్రవ్విన ఉర్లగడ్డలను తీసుకొని లోపలకు వెళ్తున్నది. ప్రక్కనే వరుసగా ఎదిగిన వంద సంవత్సరాల వయస్సున్న నిమ్మచెట్లకు పనిపిల్లలు ఎరువువేస్తూ వాటికి మందులు చల్లుతున్నారు. ఒక యవ్వనస్తుడు ఓ అట్టపెట్టెను తలమీద పెట్టుకొని ఇంటి ముందు నిలచివున్న గుఱ్ఱపుబగ్గీలో పెడుతున్నాడు.

అక్కడనుండి నూట పాతిక ఎకరాల విస్తీర్ణములో ఉన్న పార్కులోకి ప్రవేశించాడు. చుట్టూ ప్రహరీగోడ కట్టబడి ఉన్నది. సిగిరెట్టు త్రాగుతూ అలవాటైన ఆ మార్గములో నడుస్తుంటే ఎంతో ఉల్లాసము కలిగింది. పొలాలలో అయితే ఇంకా ఆహ్లాదకరంగా ఉంటుంది అనుకున్నాడు. ఎడమ ప్రక్కగా పాడిపశువులు పచ్చికబయలులో మేత మేస్తున్నాయి.

తను చేస్తున్న ఉద్యోగము వలన ఈ గొప్ప ఇంటిలో డబ్బిచ్చి అయినా సంతోషంగా జీవిస్తున్నాను అని గట్టిగా గాలిపీల్చి వదిలాడు. అదృష్టవంతులు మాత్రమే పల్లెటూర్లలో సంతోషంగా జీవించగలరు అనుకున్నాడు. అయితే జీనోల్డు నూట యాభై ఎకరాల పొలం, యాభైమంది పనివారితో ఎప్పుడు టెన్షన్‌తో జీవిస్తాడు కదా అనుకున్నాడు. వోల్గిన్ తల ఆడించాడు. మరొక సిగిరెట్ ముట్టించాడు. ఇంగ్లీషు బూట్లలో ఉన్న తన బలమైన పాదాలతో గట్టుమీద ఠీవీగా నడుస్తూ తను బ్యాంక్‌లో చేయవలసిన ఉద్యోగ కార్యక్రమాల గురించి ఆలోచించసాగాడు. ప్రతిరోజు ఉదయం పదిగంటల నుండి రెండుగంటల వరకు పని చెయ్యాలి. ఒక్కోసారి సాయంకాలం అయిదు గంటలవరకు ఉండాలి. అవికాక బోర్డు మీటింగులు, కొందరు ఖాతాదారులను ప్రత్యేకంగా సంప్రదించాలి. ఇంకా బ్యాంక్‌లో ఉండే కొందరు స్నేహితులతో సంభాషణ.

పార్కులోనుండి బయటకు వస్తే అక్కడ గొఱ్ఱెల మంద, కొన్ని పందులు, ఆవుదూడలు – పల్లెకు సంబంధించినవి మేత మేస్తున్నాయి. వాటి దగ్గరగా వెళ్తే అవన్ని చెల్లాచెదరు అవుతాయని ఆగిపోయాడు.

యూరప్‌దేశానికి – మనదేశానికి ఎంత వ్యత్యాసమున్నది? అనుకున్నాడు. తను తరచు యూరప్ వెళ్ళినపుడు కలిగిన అనుభవాలను తలచుకుంటూ – అక్కడ ఇలా పశువులు బయట ఎక్కడ కనిపించవు అనుకున్నాడు.

అక్కడ పశువులకాపరి ఓ కుర్రాడు కర్ర చేతితో పట్టుకొని నిలుచున్నాడు. అతనిని చూస్తూ మంద ఎవరిది? అన్నాడు. ఆ అబ్బాయి భయపడినట్లు కనిపించాడు. వోల్గిన్ తలమీద ఉన్న మెరుస్తున్న టోపీని చూస్తున్నాడు. వెంటనే జవాబు చెప్పలేకపోయాడు. 'ఈ మంద ఎవరిది?' అని మరలా అడిగాడు. 'మనదే' అన్నాడు ఆ అబ్బాయి. 'మనదే – ఎవరిది?' అన్నాడు వోల్గిన్ నవ్వుతూ. ఆ అబ్బాయి చినిగిపోయిన బూట్లు త్రాళ్ళతో కట్టుకున్నాడు. ఓ కోను ఆకారం టోపీ తలమీద పెట్టుకొని, చాలా మాసిపోయిన పెద్ద చొక్కా ధరించి ఉన్నాడు.

'మనదే అంటే ఏమిటి?' అన్నాడు వోల్గిన్. 'పిరోగోవ్ గ్రామానికి చెందినవి' అన్నాడు అబ్బాయి. 'నీకెన్నేళ్ళు?' అన్నాడు వోల్గిన్. 'నాకు తెలియదు' అన్నాడు అబ్బాయి. 'నీవు చదువగలవా?' అన్నాడు వోల్గిన్. 'నాకు రాదు' అన్నాడు. 'నీవు బడికి వెళ్తున్నావా?' అని అడిగాడు. 'వెళ్తున్నాను' అన్నాడు అబ్బాయి. 'ఈ దారి ఎటువెళ్తుంది?' అన్నాడు వోల్గిన్. ఆ అబ్బాయి చెప్పాడు. నిఖాలస్‌ను కలిసి స్కూలును ఇంత దౌర్భాగ్యముగా ఎలా నడిపిస్తున్నాడో అడగాలి అనుకున్నాడు వోల్గిన్. బంగళాకు వచ్చేసరికి పదకొండు అయింది. నిఖాలస్ ఇప్పుడు పట్నం వెళుతున్నాడని అప్పుడు గుర్తుకు వచ్చింది. మాస్కోకు పోస్టు చెయ్యవలసిన ఉత్తరం పట్నంలో పోస్టు చెయ్యమని నిఖాలస్‌కి ఇవ్వాలనుకొని మర్చిపోయాడు. అది చాలా ముఖ్యమైన విషయం. మాస్కోలో మేడమ్ మోడన్నా – చిత్రపటం వేలంలో తనకొరకు కొనమని చెప్పారు. ఇంటికి వచ్చేసరికి బాగా బలిసి తళతళ మెరుస్తున్న నాలుగు గుఱ్ఱాలు బండికి కట్టబడి ఉన్నాయి. దానిని నడిపేవాడు తొట్టిలో కూర్చుని చేతిలో ఖరీదైన హంటర్ పట్టుకొని ఉన్నాడు.

ప్రవేశద్వారము వద్ద చిరిగిన టోపీ పెట్టుకొని విరిగిన బూట్లు తొడుగుకొనిన యాభై సంవత్సరాల వ్యక్తి నిలబడి ఉన్నాడు. వోల్గిన్‌ని చూచి నమస్కరించాడు. 'ఏమి కావాలి?' అన్నాడు వోల్గిన్. 'నిఖాలాస్‌ని చూడవచ్చానండి' అన్నాడు. 'దేనికొరకు?' అన్నాడు. 'నేను చాలా బాధలలో ఉన్నాను. నా గుఱ్ఱం చచ్చిపోయింది' అన్నాడు. వోల్గిన్ అతనిని ప్రశ్నలు అడుగుతున్నాడు. 'నాకు అయిదుగురు

పిల్లలున్నారు. ఒకే ఒక గుఱ్ఱం ఉన్నది. అది చచ్చిపోయింది' అని ఏడ్వసాగాడు. 'ఇప్పుడేమి చేస్తావ్?' అన్నాడు వోల్గిన్. అతను మోకాళ్ళ మీద వంగి 'అడుక్కుంటాను' అని అలానే మోకాళ్ళమీద ఉన్నాడు. ఆ ముసలివాని చూస్తూ తన పర్సులో నుండి మూడు రూబుళ్ళు తీసి అతనికి ఇచ్చాడు. అతనిని చూస్తూ 'నీపేరేమిటి?' అన్నాడు వోల్గిన్. 'మిత్రి!' అన్నాడు. అతను తల నేలకి ఆనించి, వందనాలు అని చెప్పి లోనికి వెళ్ళాడు. వాకిలిదగ్గర నిఖాలస్ నిలుచుని ఉన్నాడు. 'నీ ఉత్తరం ఏది?' అన్నాడు నిఖాలస్. 'నేను మరచిపోయాను. దయచేసి క్షమించండి, ఒక్కనిమిషంలో వ్రాసి ఇస్తాను' అని తనగదిలోకి వెళ్ళి ఉత్తరం వ్రాసి, నూట ఎనభై రూబూళ్ళకి ఒక చెక్కు వ్రాసి అవి రెండూ కవరులో పెట్టి అడ్రసు వ్రాసి అతికించి నిఖాలస్‌కు ఇచ్చాడు. ఉత్తరం తీసుకుంటూ 'ఇందాక వచ్చిన వ్యక్తి మీతో మాట్లాడాడా? అతను త్రాగుబోతు. అయినా మంచివాడు. అతనికి సాయం చెయ్యవలసినదే' అన్నాడు నిఖాలాస్. బండి ఎక్కాడు. బండి కదిలింది. ఇంతలో మధ్యాహ్న భోజనానికి పిలుపు వచ్చింది.

పదిమంది మానవమాత్రులు ఈ మధ్యాహ్నం భోజనము కొరకు కష్టపడ్డారు. ఎనిమిదిమంది భోజనము నకు వీరంతా కష్టపడ్డారు. బల్లమీద వెండినీళ్ళ కూజాలు, మధ్యము, మినరల్ వాటర్, కత్తులు, పోర్కులు, ఇద్దరు మగపనివారు – వారు యూనిఫారం ధరించి వడ్డించడానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్ళు యజమానురాలి ఆజ్ఞల ప్రకారం అటు ఇటు తిరుగుతున్నారు. అందరు భోజనాలు ముగించిన తర్వాత యజమానురాలు మరచిపోయిన ఇంకా కొన్ని వంటకాలను తెప్పించింది. కాని ఎలాగో అతికష్టం మీద భోజనము ముగించారు.

✦ ✦ ✦

తన గుఱ్ఱం చనిపోయినందువల్ల అడుక్కొంటున్న ఆసామి పేరు మిత్రి సదారికోయ్! చనిపోయిన గుఱ్ఱం వద్దకు వెళ్ళేముందు ఆ రోజంతా అతను తిరుగుతూనే ఉన్నాడు. మొదటగా గుఱ్ఱం తోళ్ళుకొనే సునిన్ వద్దకు వెళ్ళాడు. తన గ్రామము ప్రక్కగా నివశిస్తున్నాడు. అతను ఇంటివద్ద లేడు కనుక అతను వచ్చేవరకు కూర్చున్నాడు. అతను వచ్చిన తర్వాత మధ్యాహ్నం భోజన సమయం వరకు బేరమాడుతూనే ఉన్నాడు. చనిపోయిన పశువులను ఊరికి దగ్గరలో పాతి పెట్టకూడదనే నిబంధన ఉన్నందువలన స్తెఫను దగ్గర గుఱ్ఱం బదులుకు పుచ్చుకొని స్తెఫన్‌ని బండిమీద ఎక్కించుకొని దాని తోలు ఒలిచి చాలాదూరంలో పాతిపెట్టాడు. మిత్రి చాలా అలసిపోయాడు. తనకు సహాయం చేసిన స్తెఫనుకు వందనాలు చెప్పి వెళ్ళి, సారాయికొట్లో కొంచెం సారాయి త్రాగాడు. ఇంటికి వెళ్ళగానే భార్య ఏదో అడిగింది. అతనికి కోపం వచ్చి భార్యను తిట్టి ఇంటి మూలలో ఉన్న గడ్డమీద అలానే పడిపోయాడు. అతను నిద్రలోకి వెళ్ళేముందు తన గుఱ్ఱం చనిపోయేముందు ఎలా అల్లాడిందో గుర్తుకువచ్చింది. గుఱ్ఱం చర్మము అమ్మగా వచ్చిన నాలుగు రూబూల్సు, వోల్గాన్ ఇచ్చిన మూడు రూబుల్సు, నిఖాలన్ ఇచ్చిన మూడు రూబుల్సు తన భార్యకు ఇచ్చి నిద్రపోయాడు. ఉదయాన్నే నిద్రలేచి తన కాళ్ళకు కట్టుకొనిన బూట్లు విప్పదీశాడు. ఇక అవి పనికిరావు. పంచలో ఉన్న టోపీని తీసుకున్నాడు. అది చాలా పేలికలుగా ఉన్నది. దానిని సరిచేసి తీసుకొని తలమీద పెట్టుకున్నాడు. ఇప్పుడతనికి గుఱ్ఱం లేదు. అతని భార్య ఇనుప పొయ్యివద్ద కూర్చుని ఒకచేత్తో చంటి బిడ్డను రొమ్మున ఆనించుకొని పాలిస్తుంది. ఆ బిడ్డ ఆమె ప్రక్కన వ్రేలాడుతూ పాలు త్రాగుతుంది. మిత్రి ఆ మూలలో వ్రేలాడుతున్న మూడు దేవుని బొమ్మలను చూచి కుడిచేత్తో మూడు నాలుగుసార్లు సిలువ గుర్తు వేసుకుంటూ ఏదో ప్రార్థనవంటిది గొణిగాడు. అదే అతని ప్రార్థన.

'ఇంట్లో నీళ్ళు ఏమైనా ఉన్నాయా?' అని భార్యను అడిగాడు. 'పెద్దమ్మాయి నీళ్ళకి వెళ్ళింది' అని జవాబు. పొయిలోనుండి వస్తున్న పొగకి అతనికి దగ్గు వచ్చింది. అక్కడున్న బెంచి చేత్తో పట్టుకొని బయటకు వచ్చాడు. పెద్దమ్మాయి నీళ్ళు తెస్తుంది. వెళ్ళి, బిందెలో నీళ్ళు చేత్తో తీసుకొని పుక్కిలించి ఊశాడు. మరలా కొన్ని నీళ్ళు తీసుకొని నోట్లో పోసుకున్నాడు. కుడిచేత్తో తలవెంట్రుకలను రుద్దుకున్నాడు. ఓ పదిసంవత్సరాల అమ్మాయి – పావడా కూడా చినిగివుంది. తల చెదరివుంది. మిత్రికి 'నమస్కారం' అన్నది. 'మేము పొలము కళ్ళెము చేస్తున్నాము. నువ్వు వస్తావా? అని నాన్న అడగమన్నాడు' అన్నది. 'ఆల్‌రైట్ వస్తానమ్మా! నేను భోజనసమయం లోపల వస్తానని చెప్పు. నేను ఇప్పుడు ఉగ్రిమ్మి వెళ్ళాల్సిన పని ఉంది' అని చెప్పి గతవారము ఈ పిల్ల తండ్రి తనకు తన పొలంపనిలో చాలా సహాయం చేశాడు. నేను తప్పక వెళ్ళాలి అనుకున్నాడు. మిత్రి పొలం వద్దకు వెళ్ళేటప్పటికి రెండు బక్కచిక్కిన గుఱ్ఱాలు కళ్ళెం మీద నీరసంగా నడుసూ ఉన్నాయి. ఒకడు గడ్డిని తిరగవేస్తున్నాడు. ఇద్దరు ఆడవాళ్ళు పంట పనలను చిన్నచిన్న

కట్టలు కదుతుంటే ముగ్గురు పిల్లలు వాటిని కళ్ళం వద్దకు చేరుస్తున్నారు. ఇందాక ఇంటికి వచ్చిన పిల్ల కనబడింది. 'మీ నాన్న ఎక్కడ?' అని అడిగాడు. 'ఆయన వామి వద్ద ఉన్నాడు' అన్నది. వామివద్దకు వెళ్తుంటే పొలం ప్రక్కగా ఒకమ్మాయి నేలలో నుండి ఉర్లగడ్డలు తవ్వి తీసి, ప్రక్కన ఉన్న కండువా మీద వేస్తుంది.

వామి వద్దకు వచ్చి మిత్రి తన కోటును తీసి ముండ్ల కంచెమీద వేశాడు. వెంటనే చాలా చురుకుగా పనిచెయ్యడం ప్రారంభించాడు. తలెత్తి చుట్టూచూశాడు. అందరు వారి సొంత పనివలె కష్టపడి పనిచేస్తున్నారు. అందరూ తనవలె సహాయం చెయ్యడానికి వచ్చినవారే! మధ్యాహ్నానికి పొలం యజమాని 'భోజనం తయారు!' అని పెద్దగా అరిచాడు. కొంచెంసేపటికి గడ్డి అంతా బయటకు లాగి గింజలు అన్నీ పోగుచేసి గోతాలలో పోశారు. అందరు చేతులు, కాళ్ళు కడుక్కొని ఇంటిలోకి వచ్చారు. ఇల్లంతా పొగ చూరి ఉన్నది. అయితే మధ్యలో బల్లమీద గిన్నెలు పెట్టి బెంచీలు చుట్టూ వేశారు. రొట్టె, సూపు, ఉడకబెట్టిన ఉర్లగడ్డలు వడ్డించారు. అందరు తింటుంటే వాకిలిదగ్గర ఒకమనిషి నిలిచాడు. అతనికి ఒక చెయ్యి లేదు. సంచి భుజానికి తగిలించుకొని – 'మీకు సమాధానము కలుగును గాక! అందిరికి మంచి ఆరోగ్యము కలుగునుగాక! యేసుప్రభువు పేరుమీద నాకేమైనా పెట్టండి' అని అడిగాడు.

'దేవుడు నీకిస్తాడయ్యా' అని ఆ ఇంటి ఇల్లాలు అని, ఇంటికోడలు వైపు తిరిగి 'అమ్మా! అతనికి కొంచెం పెట్టు' అని 'ఏమిటి ఆలోచిస్తున్నావు?' అన్నది. 'అదే అత్తయ్యా! ఏమైనా మిగులుతుందా?' అని ఆలోచిస్తున్నాను అన్నది. 'తప్పమ్మా! అలా అనవద్దు. దేవుడు ఇతరులకు ఇవ్వమని చెప్పాడు కదా! ఒక రొట్టె ఇవ్వు' అన్నది. కోడలు రొట్టెతెచ్చి అతనికి ఇచ్చింది. అందరు భోంచేసి లేచి నిలుచుని 'దేవుడు ఈ ఇంటివారిని దీవించునుగాక!' అని బయటకు వచ్చి చెట్టు నీడను కూర్చున్నారు. మిత్రి అయితే గబగబ నడుస్తూ చిల్లరకొట్టు వద్దకు వెళ్ళి తన పొగగొట్టంలోకి కొంచెం పొగాకు కొని దానిలో వేసి ముట్టించి, ఎంతో తృప్తిగా పొగవదిలాడు. మిగిలిన వారి దగ్గరకు వచ్చి కూర్చుని 'పాలిచ్చే పశువు ధర ఎంత పలుకుతుంది?' అని అడిగాడు. తనకు గుఱ్ఱం అవసరం ఎంతైనా ఉంది. తన ఆవును అమ్మి గుఱ్ఱం కొనాలని మిత్రి ఉద్దేశ్యం.

✦ ✦ ✦

ఈ విధంగా బీదలు బీద భోజనం చేస్తూ తిండి కంటే ఎక్కువైన పనులుచేస్తూ మానసికముగాను శారీరకము గాను కృంగి కృశించి పోతున్నారు. కొందరైతే బాగా బ్రతుకుతూ క్రైస్తవులమని చెప్పుకుంటూ తమ చుట్టూ జీవిస్తున్న పేదల విషయం ఆలోచించరు. మరికొందరైతే క్రైస్తవ్యము అయినా మరేదైనా మా నీతిని మేము గౌరవంగా బ్రతుకుతున్నాము అని తృప్తిపడతారు.

వేలకొలది బీదజీవులు తమ ఆకలిని చంపుకోవ డానికి మాత్రమే చేతికి వచ్చిన పనులుచేస్తూ మిగిలిపోతారు. ధనవంతులైన వారి విలాసాలకు సరిపోయే వస్తు సామాగ్రికి ఫ్యాక్టరీలలో హోటళ్ళలో పనిచేసే బానిసల వంటి జీవితం జీవించేవారు చేసే చిన్న పొరపాట్లకి ధనవంతులు బీదల దగ్గర అధికమూల్యము వసూలు చేసి పైగా శిక్షిస్తారు. ఇవన్ని చూసి..చూసి.. అలవాటైన మానవులకు బీదలు అంటే – వారు నిత్యం ఉపయోగించుకొనే వస్తుసముదాయాలలో ఒకరు అని విశ్వసించి దానికి వ్యతిరేకమైన భావనను వారి హృదయంలోకి చేరనీయరు.

ఇక్కడున్న ఓ పెద్దాయన వయస్సులో పెద్దవాడు, చదువులో పెద్దవాడు, ఆస్థిలో పెద్దవాడు. ప్రతిరోజు పేపరు చదివి తన ఉద్దేశ్యాన్ని తన హృదయంలోనే ఉంచుకొని గవర్నమెంటు మీద కామెంట్సు చేస్తున్నాడు. ఇక్కడ కూర్చున్న పెద్దాయన పూర్వం ఒక రాష్ట్రానికి గవర్నరుగా ఉండి ఇప్పుడు శాసనసభ్యునిగా స్థిరపడి పేపరు చదువుతూ ఉరిశిక్షను గవర్నమెంటువారు రద్దుచేయరు అన్న హెడ్డింగు చదివి సంతోషించాడు. ఇప్పటివరకు ఉరిశిక్షను అమలు జరిపింది బీదలమీదనే అని ఆలోచించాడు. ఇక్కడ ఒక దయగల పెద్దమ్మ తన దగ్గరున్న బొమ్మల పుస్తకంలోనుండి నక్కకథ, కుక్కకథ తన మనుమలకు చదివి వినిపిస్తూ పిల్లలు సంతోషిస్తుంటే ఆమె బోసినవ్వులు కురిపిస్తుంది. ఇక్కడున్న ఒకమ్మాయి (చిన్నపిల్ల) – తను ఎక్కడికి వెళ్ళినా చెప్పులు లేకుండా నిక్కరులేకుండా చినిగిపోయిన పావడా వేసుకొని ఆకలితో క్రింద రాలిపడిన వేపపండ్లను తింటూ తనచుట్టూ తిరిగే పిల్లలను చూసి జీవితమంటే అంతా ఇంతే అనుకుంటుంది.

ఇలా ఈ దేవునిలోకంలో ఎందుకు జరుగుతుంది?

# యేసుప్రభువు మా ఇంటికొచ్చారు 2

గుండాబత్తిని

**5. యేసుప్రభువు తీర్పుతీర్చే దేవుడు :** మా పెదనాన్నగారు వెనక్కు తిరిగిపోయినాక, మా నాన్నగారిని కూడా యేసు ప్రభువును వదిలేయమని కోరారు. ఆయన ఒప్పుకోలేదు. ఆ సందర్భములో మా పెదనాన్నగారు మా నాన్నగారితో ఏమన్నారంటే – ఒరే రోశయ్య! నీవు నా తరువాత పుట్టి, నా ఎంగిలి పాలు తాగినవాడివి. నేను కులములో కలిసిపోగా లేనిది నీకేమయింది? నీవు చనిపోతే దిక్కులేని చావు చస్తావు. దారిన పోయేవాడు నిన్ను ఎత్తేస్తాడు అన్నారు. అప్పుడు మా నాన్నగారేమన్నారంటే – చనిపోయిన తరువాత నా ఆత్మ దేవుని దగ్గరకు వెళుతుంది. నా శరీరము ఏమైపోతే ఏమైంది? నా శవాన్ని కుక్కలు, గద్దలు తినివేసినా నాకు బాధేమిటి? అన్నారు.

వీరిద్దరి మధ్య ఈ సంభాషణ జరిగిన తరువాత సంవత్సరాలు దొర్లిపోతున్నాయి. అందరూ ఈ మాటలన్ని మర్చిపోయారు. కానీ దేవుడు మా పెదనాన్న మాటలను మర్చిపోలేదు. ఆయన మాటలను దేవుడు సవాలుగా తీసుకున్నట్లున్నారు. దేవుడు రోషముగల దేవుడు గదా!

మా పెదనాన్నగారికి ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్నకుమారుడు రేణిగుంటలో రైల్వే ఉద్యోగము చేస్తున్నారు. ఒకరోజు మా పెదనాన్నగారు చిన్నకొడుకు దగ్గరకు వెళ్ళి కొంతకాలము ఉండి, తిరిగి మా ఊరు వస్తున్నారు. కావలికి ముందు బిట్రగుంట అనే స్టేషను ఉంది. బిట్రగుంట దగ్గరలో కడనూతల అనే గ్రామం ఉంది. ఆ గ్రామములో మా పెదనాన్నగార్కి బంధువు లున్నారు. ఆయన బిట్రగుంటలో దిగి, బంధువుల దగ్గరకు వెళ్ళి తరువాత సిరిపురం రావాలనుకున్నారేమో తెలియదు. బిట్రగుంట స్టేషనులో దిగి కడనూతల వెళ్ళాలంటే స్టేషను నుండి కొంతదూరం రైలు ట్రాక్ మీద నడిచి తరువాత రోడ్డుమీదకు వెళ్ళాలి. రైలు ట్రాక్ మీద నడువవలసిన దూరంలో మధ్యలో ఒక బ్రిడ్జి ఉంది. ఆ బ్రిడ్జి మీద నడువడానికి ఒక ఇనుపరేకు వేసి ఉంది. మా పెదనాన్నగారు వెళ్ళే సమాయనికి ఆ రేకు ఎవరో ఎత్తుకొనిపోయారు. అందుచేత డైరెక్టుగా చెక్క స్లీపర్ల మీద నడువవలసి వచ్చింది. ఆయన అరవై సంవత్సరాలు దాటిన వ్యక్తి గనుక రైలు ట్రాక్ మీద నడిచేటప్పుడు కాలుజారి క్రింద కాలువలో పడిపోయారు. అధి సాయంత్రపు సమయం.

రైల్వే పనివారందరు డ్యూటీలు దిగిపోయే సమయం. అందుచేత ఆయన పడిపోవడం ఎవరూ చూడలేదు. క్రింద కాలువలో నీళ్ళులేవు గాని ఊబి ఉంది. అందుచేత ఆయన ఊబిలోనికి దిగబడిపోయారు. తలమాత్రం బయటకు కనబడుతోంది. మిగలిన దేహమంతా ఊబిలోకి వెళ్ళిపోయింది. మరుసటిరోజు ఉదయం రైల్వే ట్రాక్ మీద పనిచేసే ఉద్యోగులు చూశారు. పోలీసుల సమక్షములో ఆయనను బయటకు తీసి సాయంత్రము వరకు ఉంచారు. ఆయన అక్కడ చనిపోయారని బంధువులకు ఎవరికీ తెలియదు గనుక ఆయన కొరకు ఎవరూ రాలేదు. అందుచేత పోలీసుల సమక్షములో రైల్‌ట్రాక్ ప్రక్కన సమాధి చేశారు. మా పెదనాన్నగారు మా నాన్నగారితో నీవు క్రీస్తును నమ్ముకున్నందున, కులము వెలివేసినందున దిక్కులేని చావు చస్తావు, దారినపోయేవారు నిన్ను ఎత్తేస్తారు అన్నారు. ఈ మాటలు అందరూ మర్చిపోయినా దేవుడు మరచిపోలేదు. బోలెడంత బలగమున్న మా పెదనాన్నగారు దిక్కులేని చావు పొందారు. దారినపోయే ఉద్యోగులు ఆయనను ఎత్తేశారు.

మా పెదనాన్నగారు ఎంతలోతు నీటిలోకి దిగి, బాప్తీస్మము పొంది, యేసు ప్రభువును వదిలేశారో – అంతలోతు ఊబిలోనికి ఆయన దిగిపోయి చనిపోయారు. మా పెదనాన్నగారి చిన్నకొడుకు పేరు పోతయ్య. ఈయన దగ్గరకు వెళ్ళివస్తూనే మా పెదనాన్నగారు చనిపోయారు.

**6. మా నాన్నగారి మరణం :** మా నాన్నగారు 1971 జనవరి 13వ తేది తెల్లవారు జామున చనిపోయారు. చనిపోయేముందు మా అమ్మను పిలిచి నేను ప్రభువు దగ్గరకు వెళుతున్నాను. ప్రభువు నన్ను పిలుస్తున్నారు, నువ్వు, పిల్లలు జాగ్రత్త అని చెప్పి ప్రాణం వదిలేశారు. అవి సెలవు దినాలు కాబట్టి నేను తప్ప మా నాన్నగారి పిల్లలు, మా పెదనాన్న గారి పిల్లలు అందరూ ఊర్లోనే ఉన్నారు. నేను కాకినాడ బైబిల్ స్కూల్లో ఉన్నాను. మా నాన్నగారు ప్రభువును నమ్ముకున్నాక ఆయనకు చదువులేకపోయినా మంచి ప్రార్థనా జీవితము ఉండేది. అందుచేత మా గ్రామములో ఆయన

ప్రార్థన ద్వారా అన్నికులాల వారికి రోగ స్వస్థతలు జరిగాయి, దెయ్యాలు కూడా వెళ్ళిపోయేవి. దెయ్యము పట్టిన మనిషిని మధ్యలో కూర్చోబెట్టి – "ఏ పాపమెరుగని ఓ పావనమూర్తి, పాపవిమోచకుండా" అనే పాటను అందరూ పాడుచుండగా ఆ వ్యక్తిలో నుండి దెయ్యము బయటకు వచ్చి – ఊరు, పేరు చెప్పి, ఎక్కడ ఎలా పట్టిందో చెప్పి వెళ్ళిపోయేది. అందుచేత అన్ని కులస్తులవారు కూడా ప్రభువును నమ్ముకున్నారు. మా నాన్నగారు చనిపోయేసరికి – మా కులస్తులు, ఇతర కులస్తులు, కావలినుండి పెద్ద సంఘము వారు, బంధువులు అందరూ వచ్చి ఘనంగా సమాధి చేశారు. మా నాన్నగారు దిక్కులేని చావు చస్తారని మా పెదనాన్నగారు అనుకున్నట్లుగా దేవుడు జరుగనివ్వలేదు.మా నాన్నగారు చనిపోయినాక, మా అమ్మ చాలాకాలం బ్రతికి 21-12-96న చనిపోయారు.

**7. దేవుడిపట్ల, మా తల్లిదండ్రులపట్ల నా కృతజ్ఞత :** మా తల్లిదండ్రులు యేసుప్రభువునందు విశ్వాసముంచి, ఆయన కొరకు నిలబడి మాకు సరైన దేవుని చూపించారు. అందుచేత కృతజ్ఞతగా నా రెండవ మనవరాలికి జెరోరా అనే పేరు పెట్టాను. జె అనగా జీసస్, రో అనగా రోశయ్య, రా అనగా రాగమ్మ. జెరోరా అనేమాటకు రోశయ్య, రాగమ్మల దేవుడని అర్థము పెట్టాను. దేవుడు యూదులకు – "అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడు" మాకైతే – రోశయ్య, రాగమ్మల దేవుడు. అందుచేత నా లిటరేచర్ పరిచర్యకు – జెరోరా డిఫెండింగ్ మినిస్ట్రీ అని పేరు పెట్టుకొని, దేవునిపట్ల, నా తల్లిదండ్రుల పట్ల ఈవిధంగా నా కృతజ్ఞతలను కనబరచుకొంటున్నాను.

**8. మా నాన్నగారి భక్తి విధానము :** మా తల్లిగురించి ఎక్కువగా చెప్పలేను గాని, ఆమె మంచి ప్రార్థనాపరురాలు. రాత్రి పండుకొనేముందు చాలాసేపు ఒంటరిగా ప్రార్థన చేసేది. తెల్లవారు జామున కూడా – విధిగా చాలాసేపు ప్రార్థన చేస్తుంది. మా తల్లికి చదువు ఏమీలేదు. మా నాన్నగారు ఐదవ తరగతి వరకు చదువుకున్నారు. అందుచేత తెలుగు గుణించి, గుణించి చదువుకునేవారు.

ఆయన బైబిలు గ్రంథము చదువుచున్నప్పుడు – ఏ మాట దొరికితే ఆ మాట ప్రకారము జీవించుటకు మొదలుపెట్టేవారు. ఒకసారి ఆయన వాక్యము చదువుచుండగా – వేకువజామున సితారతో దేవుని కీర్తించుము అనే మాటలు దొరికాయి. మా ఊరికి ఒక బైరాగి అనపకాయ సితారాతో వచ్చాడు. మా నాన్నగారు అతని దగ్గర ఆ సితార కొని, ప్రతిరోజు తెల్లవారుజామున ఆ సితార వాయిస్తూ పాటలు పాడుకొని ప్రార్థన చేసేవారు.

మా నాన్నగారికి అందరిలాగా పుస్తకములో పాటలు రావు. ఆయన సొంత కవిత్వము ద్వారా పాటలు తయారుచేసుకొని, ఆయన సొంత రాగాలు పెట్టి పాడుకొనే వారు. పదుగురు నడిచే దారిలో – కాలికి తగిలే ఎదురు రాయి గాని, ఏదైనా చెట్లు మోడు గాని కనబడితే, మా నాన్నగారు గునపము తెచ్చి ఆ రాయిని తొలగించి, దారిని బాగుచేసేవారు. మా పేట వారికి ఒక నేల నుయ్యి ఉండేది. అందరు నీరు తోడుకోవడము వలన నుయ్యి చుట్టు బురద బురదగా ఏర్పడేది. మా నాన్నగారు పారతో మట్టి తెచ్చి నుయ్యి చుట్టు వేసి మరల ఆ ప్రాంతాన్ని పొడిగా చేసేవారు. ఊరందరికి లేని శ్రద్ధ నీకెందుకని మా అమ్మ దెబ్బలాడేది. మనము నిజదేవుడిని నమ్ముకొన్న వాళ్ళము, మనకు వారికి తేడా లేదా? అని మా నాన్నగారు అనేవారు.

మేము పేదవాళ్ళమైనప్పటికి – మాకంటే పేదవాళ్ళు మా పేటలో ఉండేవారు. మా ఊరికి పడమరగా అడవి ఉండేది. వీరంతా ఉదయం అడవికి వెళ్ళి కట్టెలు కొట్టి తెచ్చుకొని, సాయంత్రం కావలికి వెళ్ళి, ఆ కట్టెలు అమ్ముకొని బియ్యం వగైరా సరుకులు తెచ్చుకొని జీవించేవారు. ఉదయం అడవికి వెళ్ళేటప్పుడు చద్దన్నము లేక గంజన్నము తిని, కొట్టిన కట్టెలు ఇంటికి తెచ్చుకోవాలి. మాకంటే పేదవాళ్ళు రాత్రి అన్నము లేక, ఉదయము అడవికి వెళ్ళి కట్టెలు కొడుతూ సొమ్మసిల్లి పడిపోయేవారు.

మా తల్లిదండ్రులు తాము పట్టుకెళ్ళిన అన్నములోని గంజి వీరు త్రాగి అన్నము సొమ్మసిల్లినవారికి పెట్టి వారి కట్టెల మోపు కూడా కొంతవరకు మోసి, వారికి సహాయము చేసేవాళ్ళు. వీరంతా మమ్ములను వెలివేసిన వాళ్ళే. మా తల్లిదండ్రుల సహాయము ఇంతగా పొందినా, వాళ్ళ ఇళ్ళల్లో శుభకార్యాలకు మమ్ములను రానీయరు. ఇదీ విశేషము!!

# సువార్తలలోని యేసు కథ



మొదటిసారి ఆయన దేవాలయ ప్రాంగణమును శుద్ధిచేశాడు. వారిని సరైన దారిలో పెట్టడానికి – నా తండ్రి ఇంటిని వ్యాపారపుటిల్లుగా చేయకూడదని అన్నాడు. ఇప్పుడైతే పూర్తిగా మెస్సయ్య హోదాలో "నా మందిరము సమస్త అన్యజనులకు ప్రార్థనామందిర మనబడును" అని అన్నాడు.

యాజకులు, లేవీయులు అందరు ఏదో ఓ విధంగా భాగస్వాములై డబ్బు సంపాదిస్తున్నారు. ఈ సంగతి అంతా జరిగిన తర్వాత పట్టణంలోని కొందరు పెద్దలతో కలిసి సభ ఏర్పాటుచేసుకొని "యేసును ఏమి చేసి వదిలించుకోవాలి? ఎలా సంహరించాలి?" అని ఆలోచన చేశారు.

పస్కాపండుగకు యెరూషలేమునకు వచ్చే విదేశస్తులు పదిహేను భాషల ప్రజలు అని అపోస్తలుల కార్యములో చెప్పబడినది. అంతేకాక ఇంకా అనేక దేశాలనుండి ఆరాధించుటకు వచ్చినవారే కాక మతమునకు సంబంధము కాని గ్రీకులు కూడా యెరూషలేము వచ్చారు. వీరు ఇక్కడికి వచ్చేముందు యేసును ఏ స్థలములో ఖచ్చితంగా దర్శించగలరో అదంతా ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకొని గ్రీకు దేశస్తులు వచ్చారు. చరిత్ర ప్రకారం వీరు గ్రీకు "ఎడిస్సా" నుండి రాజైన అబ్గారస్ యేసుకు ఓ ఉత్తరం వ్రాసి పంపారు.

వారు యేసు శిష్యులను గూర్చి వాకబు చేసి గ్రీకు వారి పేరు గలిగిన ఫిలిప్పును కలుసుకున్నారు. యేసుతో ప్రత్యేకమైన దర్శనము ఇప్పించమని కోరారు. ఫిలిప్పు పేరైతే గ్రీకు వారిదేకాని అతను హెబ్రీయుడు. ఇటువంటి విషయాలలో అంద్రెయగారు సరైన మనిషి అని, అంద్రెయ దగ్గరకు తీసుకొనివెళ్ళి సంగతి చెప్పారు. అబ్గారస్ రాజు వ్రాసిన ఉత్తరంలో తను యేసునందు విశ్వాసముంచిన అన్యుడనని, యేసు వచ్చి తనను ఇక్కడి ఈ రుగ్మతలనుండి కాపాడుటకు తన దేశమునకు రావలసినదిగా యేసును ఆహ్వానించాడు. వీరందరు యేసు దగ్గరకు వచ్చి సంగతి చెప్పారు. ఇది విన్న తరువాత యేసు హృదయంలో స్పందించాడు. ఇప్పుడు ఈ గ్రీకులే కాక, ప్రపంచంలోని అన్ని జాతుల తరగతుల వారు యేసుకొరకు తపించిపోతారని చూచాడు. ముందు తను ఫలించాలంటే తను పైకెత్త బడాలి. భూమిలో పాతిపెట్టబడాలి. మూడవరోజున పైకి మొక్కగా రావాలి. నూరంతలుగా ఫలించాలి.

ముందు తన మరణము ద్వారా తండ్రి మహిమపరచబడాలి. కొద్దిరోజులలో కొన్ని గంటలలో ఆయన ఘడియ ప్రారంభమవుతుంది. "ఇప్పుడు నా ప్రాణము కలవరపడుచున్నది" అన్నాడు. తను దేవుడైనా, మానవుని మానవత్వము పరిపూర్ణముగా అనుభవములో ఉన్నది. "నేనేమందును?" అని తలపైకెత్తి "తండ్రి! ఈ ఘడియ తటస్థించకుండా నన్ను తప్పించుము" అన్నాడు.

తండ్రి శిక్షించడానికి సిద్ధపడినప్పుడు చిన్నబిడ్డ వణికిపోయి నట్లుగా తండ్రిని అర్థించినట్లుగా! ఒక్కక్షణం మాత్రమే! వెంటనే ఆయనను ఆయన తమాయించుకుని "అయినను ఇందుకోసమే నేను ఈ ఘడియకు వచ్చితిని" అన్నాడు. తన తండ్రి మహిమను కోరటమే ప్రతి నిమిషము ఈ లోకంలో యేసు కోరుకున్నది. "తండ్రి! నీ నామము మహిమపరచుము" అని అన్నాడు. వెంటనే "నేను దానిని మహిమపరచితిని. మరల మహిమ పరతును" అని ఒక శబ్ధము అక్కడ ఉన్న ప్రతి ఒక్కరు విన్నారు.

కొందరు "పెద్ద ఉరుము వచ్చింది" అన్నారు. "కాదు దేవదూత ఎవరో యేసుతో మాట్లాడాడు" అని కొందరన్నారు. కాని పరలోక సైన్య సమూహమంతా ఇప్పుడు యేసును చూస్తున్నారు. యేసు సర్వశక్తిమంతుడైన మానవుడు, దేవుడుకూడా! అయితే సర్వమానవ పరిరక్షణకై ఆయన పొందవలసిన సిలువమరణము ఆయన ఏ క్షణాన్నైనా మానుకోవచ్చు.

కాని దేవునిప్రేమ – యేసుని ద్వారా ప్రవహిస్తూ సిలువ వద్దకు తీసుకొని వెళ్తున్నది.

ఈ సిలువ మరణము ద్వారా ఈ యుగదేవతయైన సాతానును పడవేస్తాడు. శిలువ మీదకు తాను వెళ్ళినప్పుడు మానవులనందరిని తన యొద్దకు ఆకర్షిస్తాడు.

"రబ్బీలు చెప్పినదానిప్రకారం మెస్సయ్య ఎల్లప్పుడు ప్రజలతో ఉండి యూదుల రాజ్యం స్థాపిస్తారని చెప్పారు. మరి ఈయన పైకెత్త బడడడం ఏమిటి? దీనికి అర్థం ఏమిటి?" అంటున్నారు జనం.

యెషయా ప్రవచనములు 53:1 - మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను? యెహోవా పిలుపు ఎవరికి బయలుపరచ బడెను? ఇది దేవుని ప్రణాళిక. అన్యజనుల లెక్క పూర్తయ్యేవరకు యూదులు సువార్తను నమ్మరు. పైగా తన హృదయాన్ని కఠినపరచుకున్నారు. కనుక మోషే వాక్కు వారి హృదయాలను కఠినపరిచింది.

సువార్తకు మనుష్యులు తమ హృదయాన్ని కఠినపరచుకుంటే సువర్త వారి హృదయాలను కఠినపరుస్తుంది. యెషయా యేసుని మహిమ చూశాడు. కనుక మెస్సయ్యను గూర్చిన ప్రవచనము చెప్పాడు.

ప్రతిచోట పరిపాలకులు - కొందరు పరిసయ్యులు, మరికొందరు యాజకులు యేసును హృదయపూర్వకముగా విశ్వసించారు. కాని సన్‌హెద్రిన్ సభకు జడిసి మరణముకంటే భయంకరమైన "వెలి"కి భయపడి యేసును పదిమందిలో ఒప్పుకోలేదు. అందువల్ల రక్షణకు దూరమయ్యారు.

''నన్ను విశ్వసించువాడు నన్నేకాక నన్ను పంపినవానిని కూడా విశ్వసిస్తాడు. అతడు నన్ను చూసినప్పుడు నన్ను పంపిన వానిని చూసినట్లే నేను ఈ ప్రపంచములోకి వెలుగుగా వచ్చాను. ఎందుకంటే నన్ను విశ్వసించేవారు చీకటిలో ఉండకూడదని. అందుచేత నేను చెప్పే మాటలన్ని తండ్రి నాతో చెప్పమని ఇచ్చిన మాటలే!

ఎవడైనను నా మాటలువిని వాటిని అనుసరించని వానికి నేను తీర్పు తీర్చను. ఎందుకంటే నేను ఈ ప్రపంచానికి తీర్పు తీర్చడానికి రాలేదు. కాని నేను రక్షించడానికి వచ్చాను. నన్ను, నా మాటల్ని ఇష్టపడక వ్యతిరేకించే వారిపై ఒక న్యాయాధిపతి ఉన్నాడు. నేను నా ఇష్టప్రకారం మాట్లాడలేదు. గాని నా తండ్రి నాకు ఏమి చెప్పమని ఆజ్ఞాపించాడో అలానే చెప్పాను. ఆయన ఆజ్ఞ నిత్యజీవానికి నడిపిస్తుందని నాకు తెలుసు. అందుచేత నేను చెప్పేమాటలన్ని తండ్రి నాతో చెప్పమని ఇచ్చిన మాటలే!" అన్నాడు. (శిష్యుడైన యోహాను యేసుక్రియలు సమాజములో చేసినవి ఇంతటితో ముగించాడు.)

ఆ సాయంకాలం తిరిగి బేతనియ వచ్చేటప్పుడు ఆ అంజూరపు చెట్టు వ్రేళ్ళతో సహా ఎండిపోయి ఉంది. పేతురు "రబ్బీ! అది చూడండి మీరు శపించిన చెట్టు ఎలా ఎండిపోయిందో!" అన్నాడు.

"దేవుడ్ని విశ్వసించండి, ఇది నిజం హృదయంలో అనుమానించ కుండా తాను అన్నది జరుగతుందని నమ్మి ఒక కొండతో వెళ్ళి సముద్రములో పడు అంటే అలాగే సంభవిస్తుంది. అందువల్ల నేను చెప్పేదేమంటే మీరు ప్రార్థించేటప్పుడు ఏమి అడిగినా మీకు లభిస్తుందని సంపూర్ణంగా విశ్వసించండి. అప్పుడు మీకది లభిస్తుంది. అంతేకాక మీరు ప్రార్థించడానికి నిలుచున్నప్పుడు మీకు ఎవరితోనన్నా విరోధం ఉంటే అతన్ని క్షమించండి. అప్పుడు పరలోకంలో ఉన్న మీ తండ్రి మీ పాపాలు క్షమిస్తాడు. మీరు ఇతరులను క్షమించకపోతే పరలోకంలో ఉన్న మీ తండ్రి కూడా మీ పాపాలను క్షమించడు" అని అన్నాడు.

ఇంత వరకు సద్దూకయ్యులు యేసును ఏదైనా ఒక సూచక క్రియను చూపించమని అడిగేవారు. అయితే ఇప్పుడు వారి పరిపాలనలో ఉన్న దేవాలయము విషయంలో యేసు జోక్యం కలిగించుకున్నాడు. అది రాజకీయంగా వారికి పెద్ద దెబ్బ అని భావించి, ఇప్పుడు యేసును శత్రువుగా భావించారు.

"ఎన్నిరకాలుగా ఆలోచించినా యేసు దేవుని కుమారుడే! మెస్సయ్య! ఇందులో కొంచెమైనా సందేహములేదు. మొన్న ఈ మధ్యనే కదా ఆయన పేతురుతో 'ప్రపంచ పునర్జన్మ ముందు మనుష్యకుమారుడు తన మహిమగల సంహాసనము మీద ఆసీనుడై యుండినప్పుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు' అని చెప్పాడు. కనుక పన్నెండుగురు శిష్యులు కూడ సంహాసనాసీనులై తలా ఒక గోత్రానికి రాజులౌతారు. కాని అది ఎప్పుడు? ఎప్పుడు? ఒకవేళ యేసును చాటు నుంచి ఆకస్మికమైన మరణం సంభవిస్తే ఇక మెస్సయ్య ఎలా అవుతాడు?

# హన్నాకృప

## ఆధ్యాత్మిక క్రైస్తవ మాసపత్రిక 13వ వార్షికోత్సవ సందర్భమున పోషకులకు, పాఠకులకు, అభిమానులకు అభినందనలు


**Editor :**
**Rev. Nathaniel R.Kodavatikanti**

చీఫ్ ఎడిటర్
కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర
**9866 716 506**


---



2012 సెప్టెంబర్ 1వ తేదిన మన ఆత్మీయ తండ్రి - ప్రభువు నందు నిద్రించిన బిషప్. డా ॥ యం.యస్. శాంతవర్ధన్ గారి ప్రధమ జ్ఞాపకార్ధ కూడిక.

దేవుడు తండ్రిగారికి బయలుపరచిన దైవిక మహిమశాల : గుంటూరు - విజయవాడ నేషనల్ హైవే మధ్యగల నంబూరు గ్రామమందు జరుగును.

**సమయం : ఉదయం 10 గంటలకు**

# North East West South వార్తలు

## పొంచివున్న ముప్పు “లవ్ జీహాద్”

**కేరళ 20-7-2012 :** ఇస్లామిక్ తీవ్రవాదులు ఇప్పుడు క్రొత్తరకం ‘జీహాద్’కు తెరతీశారు. ముస్లిమేతర అమ్మాయిలను పెండ్లి పేరుతో ప్రేమించి ఆపై ఇస్లాం మతమార్పిడితో పెండ్లికి ముడిపెట్టి చివరగా వారిని తీవ్రవాదం వైపు మళ్ళిస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. 2008 ముంబాయి దాడులతో సంబంధం ఉన్న నజీర్ అనే లష్కర్-ఇ-తోయిబా అనే పాకిస్తాన్ తీవ్రవాద సంస్థ సభ్యునికి మొబైల్ సిమ్‌కార్డ్ అందించిన నేరం క్రింద “షాహిన” అనే యువతి ఖైదు చేయబడింది.

వివరాలు పరిశీలిస్తే ఈ “షాహిన” అనే ముస్లిం యువతి అసలుపేరు “దీప చెరియన్”. నౌషద్ అనే ముస్లిం యువకుని ప్రేమలో పడి అతని పెండ్లాడుటకు ఇస్లాం మతం స్వీకరించి ‘షాహిన’గా మారింది. ఈ ఉదంతంపై కేరళ ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి తీవ్రవాద కార్యక్రమాలు జరగడం లేదని జూలై 16వ తేదీ తోటి శాసనసభ్యురాలైన కె.కె.లతిక అడిగిన ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. ఇది ఇలా ఉంటే కొన్ని కేరళ శక్తులు స్త్రీలను - ధనము, వివాహము, మొదలైన మార్గాల ద్వారా చేరదీసి తీవ్రవాద కార్యకలాపాలకు ఉపయోగించుకోవాలన్న సారాంశము ఉన్న కొన్ని విషయాలు ‘వికిలీక్స్’ బయట పెట్టినట్లు మద్రాసులోని అమెరికా ఎంబసిలో ఓ ఫైల్ వెలుగుచూసింది.

అయితే అందరు ముస్లిం యువకులు ఈ రకమైన ధోరణిలో లేరని తెలుస్తుంది. 2006 నుండి ఇప్పటివరకు కేరళలో 2,687 మంది స్త్రీలు ముస్లిం మతాన్ని స్వీకరించగా అందులో 2,195 మంది హైందవులు, 492 మంది క్రైస్తవ యువతులు ఉన్నారు.

## ఇండియాలో క్రైస్తవులపై పెరుగుతున్న దాడులు

**కర్ణాటక, జూలై 15 :** కర్ణాటకలో ఓ పాస్టర్ గారిపై మతమార్పిడి చేస్తున్నాడన్న నెపంతో హైందవ మత తీవ్రవాదులు దాడిచేసి నిర్బంధించారు. మహారాష్ట్రలో క్రైస్తవ వ్యతిరేక శక్తులు ఓ క్రైస్తవ గిరిజన పాఠశాలపై దాడిచేశారు. హర్యానాలో నిర్మాణంలో ఉన్న ప్రార్ధనా మందిరాన్ని ధ్వంసం చేశారు. ఈ మూడు సంఘటనలు ఒకేరోజు జరగడం విశేషం.

**1.** వివరాలు పరిశీలిస్తే విద్యానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయినగర్ గ్రామంలో నివశించే పాస్టర్.నతానియేల్ సుభాష్ ఇమ్మానుయేల్ పెంతెకోస్టు ప్రార్ధనా మందిరమును నడిపిస్తున్నారు. సుమారు ఇరవైమంది ప్రార్ధనలకు హాజరవు తుంటారు. జూలై 15 ఆదివారం నాడు ఆరాధన జరిగే సమయంలో సుమారు ఇరవైమంది భజరంగ్ దళ కార్యకర్తలు, ఆరెస్సెస్ కార్యకర్తలు దాడిచేసి పాస్టర్‌ను తీవ్రంగా గాయపరిచి సుమారు ఒక కిలోమీటరు ఈడ్చుకుంటూ వెళ్ళి విద్యానగర్ పోలీస్‌స్టేషన్‌లో బలవంతపు మతమార్పిడి చేస్తున్నాడని కేసు నమోదు చేశారు.

**2.** మహారాష్ట్రలోని తావల్‌పాడ అనే గిరిజన గ్రామంలోని క్రైస్తవ పాఠశాలపై సుమారు యాభైమంది హైందవ మత తీవ్రవాదులు దాడిచేశారు. ఈ గుంపుకు ఏక్‌నాథ్ జుగేరే అనే బి.జె.పి. నాయకుడు నాయకత్వం వహించారు. గాయపడిన వారంతా దాడి జరిగిన సమయంలో భక్తిగీతాలు పాడుతూ ధ్యానంలో ఉన్నారు. పోలీసులు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలియ వచ్చింది.

**3.** హర్యానా రాష్ట్రంలోని శిర్‌స్రా జిల్లా పాటిల్ డాబర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న చర్చిని అక్కడి హైందవులు కూల్చివేసినట్లు తెలియవచ్చింది. హర్యానా మెస్సయ్య సమితి అనే క్రైస్తవ సంస్థకు చెందిన పాస్టర్ అలియాకిమ్ జెన ఈ చర్చి నిర్మాణం చేపట్టారు. గ్రామంలో సుమారు పాతిక కుటుంబాలవారు ఆరాధనకు హాజరవుతారని తెలిసింది.